

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

వసంతాల తెలుగుదేశం


Voice of the leader

పోలవరం నా ప్రాణం. అది నేను పెంచిన బిడ్డ. ఆ బిడ్డను మళ్లీ రాష్ట్రానికి పనికి వచ్చే విధంగా తయారు చేయడం నా బాధ్యత. చేసి చూపిస్తా.



వాతావరణం
29° 24°-32°
గాలిలో తేమ 86%
మబ్బుగా ఉంటుంది
శుక్ర 28° | శని 28° | ఆది 30°

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH



కర్నూలులో చంద్రబాబు హయాంలో నిర్మాణం మొదలైన వెయ్యి మెగావాట్ల అల్ట్రా మెగా సోలార్ పార్కు

# ఎవరు రాయలసీమ ద్రోహి?

తెలుగుదేశం అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును రాయలసీమ ద్రోహి అని ప్రజల్ని నమ్మించటానికి వైసిపి అబద్ధాల కోరులు కర్నూలులో 'రాయలసీమ గర్జన' పేరుతో కారుకూతలు కూశారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు ప్రజలు అడుగుతున్న ప్రశ్నలివే..

చంద్రబాబు రాయలసీమ ద్రోహి ఎలా అయ్యారు? కర్నూలులో ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద సోలార్ పార్క్ ఏర్పాటు చేసినందుకా? అదే ఉమ్మడి జిల్లాలో 40 వేల మెట్రిక్ టన్నుల మామిడి ప్రాసెసింగ్ పరిశ్రమని, జైన్ ఇరిగేషన్ సంస్థని ఏర్పాటు చేసినందుకా? ఎన్.ఎస్.ఎల్ మైనింగ్ సంస్థని రామళ్లకోటలోని వీరయపల్లి వద్ద నెలకొల్పడానికి తోడ్పడినందుకా? జియో మైసూర్ కంపెనీని తుగ్గలి మండలంలో ఏర్పాటు చేయించినందుకా? కొలిమిగుండ్లలో సిమెంటు పరిశ్రమలు వచ్చేలా చేసినందుకా? ఓర్వకల్లులో 22 వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటు చేసినందుకా? పులికనుమ క్రింద 26,400 ఎకరాలు, పులికుర్తి ద్వారా 9,800 ఎకరాలకు సాగునీరు అందేలా రూ.120 కోట్లతో పులికుర్తి ఎత్తిపోతల నిర్మించిందుకా? 21,300 ఎకరాలకు సాగునీరు అందేలా రూ.116 కోట్లతో సిద్ధాపురం ఎత్తిపోతల కట్టినందుకా? రూ. 110 కోట్లతో 18 నెలల్లో ఓర్వకల్లులో ఎయిర్‌పోర్ట్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసినందుకా? కేవలం కర్నూలు జిల్లాలో 9,937 మందికి రూ.35 కోట్ల విలువైన పెళ్ళికానుకలు ఇచ్చినందుకా? 623 ఎకరాల్లో 670 కోట్ల వ్యయంతో మెగా సీడ్ పార్క్ ఏర్పాటు చేయ తలపెట్టినందుకా? 60 వేల ఎకరాలకు సాగునీరు అందేలా రూ.330 కోట్ల వ్యయంతో ముచ్చుమర్రి ఎత్తిపోతల నిర్మించినందుకా? కర్నూలులో రూ.2.5 కోట్లతో సైబర్ ఫోరెన్సిక్ ల్యాబ్ ఏర్పాటుచేసినందుకా? జిల్లా వ్యాప్తంగా రూ. 295 కోట్లతో తారురోడ్లు వేసినందుకా? "ఇప్పుడు ఇవన్నీ అవసరం లేదు, లేని, రాని హైకోర్టును తీసుకువస్తే చాలు" అని చెబుతున్న వైసిపి నాయకులు కాదా అసలైన రాయలసీమ ద్రోహులు? అవునవును అని మేధావుల ముసుగులో భజనచేస్తున్నవాళ్లు కాదా రాయలసీమకు నిజమైన ద్రోహులు?

> కర్నూలుకు చంద్రబాబు నాయుడు చేసిన దాంట్లో వందో వంతు కూడా ఈ మూడున్నరేళ్లలో చేయని వైసిపి ప్రభుత్వంలోని నాయకులు రాయలసీమ గర్జన పేరుతో చేస్తున్న నయవంచనను సీమ ప్రజలు గమనిస్తున్నారు.

LISTEN WATCH

అభిప్రాయం

ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల తొలగింపు సమంజసమేనా?



| 89% | 4% | 7% |
|---|---|---|
| కాదు | అవును | చెప్పలేం |

రేపటి ప్రశ్న : బీసీలు వైసీపీని నమ్ముతున్నారని భావిస్తున్నారా?

## చైతన్య దీపిక




ప్రజల్ని తలచుకుంటేనే చాలా ఆందోళనగా, గుండెదడగా ఉంది డాక్టర్!

## ఏపీ సర్కార్‌కు కేంద్రం షాక్; నిధులు వాపస్

ఆర్థిక క్రమశిక్షణ లోపించిన ఏపీ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం మరో షాక్ ఇచ్చింది. ఇటీవలే జీఎస్టీ వాటాగా ఇచ్చిన నిధులతో పాటు వివిధ హెడ్‌ల కింద మంజూరు చేసిన రూ.982 కోట్లను పాత బకాయిల కింద వెనక్కు తీసేసుకుంది. అసలే జీతాలు, పింఛన్లు చెల్లించలేని దుస్థితిలో ఉన్న రాష్ట్రప్రభుత్వం కేంద్రం నిర్ణయంతో తలలు పట్టుకుంటోంది. అసలే ఆర్థిక సంక్షోభంలో ఉన్న ప్రభుత్వానికి వస్తాయన్న నిధులు రాకపోయేసరికి ఊపిరి ఆడటం లేదు. కేంద్రం అన్ని రాష్ట్రాలకు ప్రతినెలా జీఎస్టీ వాటా నిధులు విడుదల చేస్తుంది. ఇటీవల అన్ని రాష్ట్రాలకు కలిపి ఇచ్చిన మొత్తంలో 682 కోట్ల రూపాయలు ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సి ఉంది. ఇవికాకుండా రూ.300 కోట్లు రాష్ట్రానికి ఇస్తున్నట్లు వర్తమానం అందినా అవేవీ చేరలేదు. రాష్ట్ర ఆర్థికశాఖ అధికారులను ఆరా తీయగా ఏపీ నుంచి పాత బకాయిలు రావాల్సి ఉన్నాయని, ఆ మొత్తాన్ని సర్దుబాటు చేసుకున్నారనే సమాచారం అందించింది. దీంతో ఆర్థిక అవసరాలు ఎలా సర్దుబాటు చేయాలన్న మీమాంసలో రాష్ట్ర అధికారులు పడిపోయారు.


కొత్త సొబగులతో చైతన్యరథం

తెలుగులో తొలి మల్టీమీడియా ఈ-పత్రికగా చైతన్యరథం ఇప్పటి నుంచి మిమ్మల్ని ఆకట్టుకోబోతోంది. తెలుగుదేశం పార్టీ భావజాలాన్ని ప్రతి ఇంటికి చేర్చడంతో పాటు, వర్తమాన అంశాలను ఆసక్తికరంగా మీ ముందుకు తీసుకురావటానికి చైతన్యరథం అధునాతన సాంకేతిక సొబగులతో రూపుదిద్దుకుంది. కొత్త రూపురేఖలపై మీ సలహాలను, అభిప్రాయాలను info@chaitanyaratham.org కి పంపండి.

LISTEN MORE



రాష్ట్రీయం పేజీ 7



లోకేష్‌కు నిబద్ధతే ఆయుధం

సంపాదకీయం పేజీ 8



తెలుగుదేశం హయాంలోనే బీసీ సాధికారత

ప్రజావాణి పేజీ 9



బీసీలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చింది చంద్రబాబే

క్రీడలు పేజీ 13



వెయిట్ లిఫ్టింగ్‌లో భారత్‌కు రజతం

ఉత్తరాంధ్ర

చైతన్యరథం

https://www.telugudesam.org/



యూనివర్సిటీ వీసీలుగా తొమ్మిది మంది బీసీలను టిడిపి హయాంలో నియమిస్తే, వారితో బలవంతంగా రాజీనామాలు చేయించి జగన్ సొంత వారిని నియమించుకున్నారు.

– డాక్టర్ బెందాళం అశోక్, ఎమ్మెల్యే

ఆలోచించండి

ఇదేం పాలన

## ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరు

ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై జరుగుతున్న పోరాటానికి ప్రజలు అధిక సంఖ్యలో తరలి రావాలని టిడిపి విశాఖపట్నం పార్లమెంట్ ఇంచార్జ్ మతుకుమిల్లి శ్రీ భరత్ పిలుపునిచ్చారు.శృంగవరపుకోట నియోజకవర్గం, కొత్తవలస మండల కేంద్రంలో కొత్తవలస మండల టిడిపి అధ్యక్షుడు గొరపల్లి రాము ఆధ్వర్యంలో ఇదేం కర్మ రాష్ట్రానికి నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అవునా...కాదా

## బీసీలకు వైసీపీ ప్రభుత్వం తీరని ద్రోహం: రాజేష్

నర్సీపట్నంలో టిడిపి ఆధ్వర్యంలో 'బీసీలకు ఇదేం ఖర్మ' నిర్వహించారు. మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు ఇంటి నుంచి స్థానిక ఆర్డీఓ కార్యాలయం వరకు బిసి నేతలు ర్యాలీ నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వైసిపి ప్రభుత్వం బీసీలకు తీరని ద్రోహం చేసిందని జడ్పీటీసి రమణమ్మ, అయ్యన్నపాత్రుడు తనయుడు రాజేష్ అన్నారు. ప్రభుత్వంలో కీలక పదవులన్నీ రెడ్లకు కట్టబెట్టారని తెలిపారు.

తెలుసుకోండి

## వైసిపి ప్రభుత్వాన్ని నమ్ముకున్న రైతుకు కన్నీరే

వైసిపి ప్రభుతాన్ని నమ్ముకున్న రైతులకు కన్నీరే మిగిలిందని, జగన్ రైతులకు చేసిందేమీ లేదని ముకుంద శ్రీను తెలిపారు. బుధవారం గజపతినగరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, నియెజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ కొండపల్లి అప్పనాయులు ఆధ్వర్యంలో వైసిపికి చెందిన 100 కుటుంబాలు బుధవారం తెలుగుదేశం పార్టీలో చేరాయి. వీరిలో వైసిపి యువజన విభాగం అధ్యక్షుడిగా పనిచేసిన ముకుంద శ్రీను కూడా ఉన్నారు.



# వైసీపీ అరాచక పాలనలో ప్రజలకు ఇక్కట్లు

### కొత్తవలసలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి పెద్ద సంఖ్యలో హాజరైన టీడీపీ శ్రేణులు

కొత్తవలస గ్రామంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు గొరపల్లి రాము ఆధ్వర్యంలో జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా టీడీపీ విశాఖ పార్లమెంట్ ఇంచార్జి మతుకుమిల్లి భరత్, శృంగవరపుకోట మాజీ శాసనసభ్యురాలు కోళ్ళ లలిత కుమారి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ హాజరయ్యారు. ముందుగా కొత్తవలస మండలం, కొత్తవలస గ్రామం నాలుగు రోడ్ల కూడలి వద్ద ఉన్న దుర్గ దేవి గుడిలో పూజలు చేసిన తరువాత ఇంటింటా ప్రచారం ప్రారంభించారు. ఇంటింటికీ తిరిగి వైసిపి అరాచక పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని నమోదు చేసుకున్నారు. ప్రభుత్వంపై మేము చేస్తున్న పోరాటానికి మద్దతుగా నిలవడానికి 91- 92612 92612కు మిస్డ్ కాల్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్సులు, విశాఖ టీడీపీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు, అనుబంధ కమిటీ అధ్యక్షులు, కార్యదర్సులు, రాష్ట్ర, నియోజకవర్గ ఐటీడీపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వ చేతకానితనాన్ని ఎండగతాం: విఠల్

శ్రీకాకుళం జిల్లా పలాస మండలం, వరదరాజపురం గ్రామంలో బుధవారం పార్లమెంటు ప్రధాన కార్యదర్శి విఠల్ అధ్యక్షతన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజల పడుతున్న బాధలు తెలుసుకొని వివరాలు నమోదు చేశారు. ఈ సందర్భంగా విఠల్ మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలు ప్రజలకు తెలియజేయడం కొరకు రాష్ట్ర పార్టీ ఆదేశాలతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రజల వద్దకు వెళ్ళి ఈ నియంత ప్రభుత్వంలో పడుతున్న కష్టాలను తెలుసుకొని వారి వివరాలు నమోదు చేసుకుంటున్నామన్నారు.

ఆశాభావం

## సమస్యల పరిష్కారం కోసమే

సమస్య పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి, వాటికి పరిష్కారాన్ని చూపడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని విఠల్ పేర్కొన్నారు. అధ్యక్షుడు లక్ష్మణ కుమార్, ప్రధాన కార్యదర్శి సంతోష్, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బీసీలకోసం వైసిపి ప్రభుత్వం చేసిందేమీ లేదు: బివి రామ్

వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం బీసీల కోసం ఎంతో చేస్తున్నామని ప్రకటిస్తున్నప్పటికీ, బీసీలకు చేసింది ఏమీ లేదని విశాఖపట్నం చైతన్య వారధి బి.వి.రామ్ బుధవారం అన్నారు. కీలకమైన అన్ని పదవులలోనూ ముఖ్యమంత్రి సామాజిక వర్గానికి చెందిన వారే ఉన్నారని, ప్రాధాన్యత లేని పోస్టులలో బీసీలు కొనసాగుతున్నారని పేర్కొన్నారు. వెనుకబడిన వర్గాల వారికి న్యాయం జరగాలంటే వైసిపి ప్రభుత్వం గద్దె దిగితేనే సాధ్యమవుతుందన్నారు. అణగారిన వర్గాలకు రాజకీయ చైతన్యం కల్పించాలని తెలుగుదేశం పార్టీని ఎన్‌టీఆర్ స్థాపించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే వెనుకబడిన వర్గాలతో పాటు ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వ పనితీరు ఎంత దారుణంగా ఉందంటే ఎవరు ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇలాగైతే వైసీపీకి ఓటమి ఖాయమన్నారు.



LISTEN

గజపతినగరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ కొండపల్లి అప్పలనాయుడు ఆధ్వర్యంలో వైసిపి నుంచి సుమారు 100 కుటుంబాలు బుధవారం టీడీపీలో చేరాయి.

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/

వైసిపి పాలనలో దౌర్జన్యాలు, దాడులు, కేసులు మినహా బిసిలకు ఒరిగిందేమిటి?. ఊకదంపుడు ఉపన్యాసాలు మాని ఎంతమందికి ఉపాధి రుణాలు ఇచ్చారో చెప్పాలి.

– నిమ్మకాయల చినరాజప్ప, పెద్దాపురం ఎమ్మెల్యే



## సంక్షిప్తం

విసిగిపోయి

### బిసిలకు జరిగే అన్యాయాలపై కలెక్టర్‌కు వినతి

ఇదేం ఖర్మ బిసిలకు కార్యక్రమంలో భాగంగా బిసిలకు జరుగుతున్న అన్యాయాలపై ఏలూరు పార్లమెంట్ బిసి సెల్ అధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు టిడిపి బిసి సెల్ నేతలు వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర జనాభాలో 50 శాతానికిపైగా ఉన్న బిసిలకు గత మూడున్నర సంవత్సరాల నుంచి తీవ్ర అన్యాయం జరుగుతోంది. బిసిలు హక్కుగా పొందాల్సిన సబ్‌ప్లాన్ నిధుల నుంచి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల వరకు ప్రతి అంశంలో నిరాదరణేనని అన్నారు.

ఇదేమి పాలన

### అభివృద్ధి శూన్యం, మాదకద్రవ్యాల్లో మొదటి స్థానం

నర్సాపురం పట్టణంలోని 1వ వార్డు లాకుపేటలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి పొత్తూరి రామరాజు, టిడిపి యువ నాయకులు కొవ్వలి యతిరాజా రామ్మోహన్ నాయుడు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రం అభివృద్ధిలో శూన్యం. మాదకద్రవ్యాల్లో మొదటి స్థానం రప్పించిన ఘనత జగన్మోహన్‌రెడ్డిదేనని ఆయన అన్నారు.

పోరాటం

### మండపేటలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

రంగంపేట మండలం జి.దొంతమూరులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని ఏ విధంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి అన్న దానిపై విధివిధానాలను "క్లస్టర్ - 7" యూనిట్, బూత్ ఇన్‌చార్జిలతో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సమావేశమై చర్చించారు. సమావేశంలో క్లస్టర్ ఇన్‌చార్జి సత్తిబాబు, పిరసపల్లి నాగేశ్వరరావు, వెంకటరామారెడ్డి, దేవదానరెడ్డి, వెంకన్న, శ్రీను, ఉదండారావు పాల్గొన్నారు.

# ఎవరిని కదిలించినా కన్నీటి కష్టాలే: చంద్రబాబు కోసం ఎదురు చూపులు

-రాజమండ్రిలో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి'
-సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని

తెలుగుదేశం పార్టీ రాజమహేంద్రవరం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఎమ్మెల్యే భవాని, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు ఆదిరెడ్డి శ్రీనివాస్, యర్రా వేణు గోపాల రాయుడు తదితరులు డివిజన్‌లోని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. అందరినోట కన్నీటి కష్టాలే. బాబు పాలనకు ఎదురు చూస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి విజయం ఖాయమన్నారు.




LISTEN

కార్యక్రమంలో కుడుపూడి సత్తిబాబు, బుడ్డిగ గోపాలకృష్ణ, మజ్జి రాంబాబు, మాలే విజయలక్ష్మి, బుడ్డిగ రాధాకృష్ణ, దాస్యం ప్రసాద్, బంగారు నాగేశ్వరరావు, బుడ్డిగ రవి, అట్టాడ రవి, మహబూబ్ జానీ, చింతపల్లి నాని తదితరులు

## 7వ తేదీ వచ్చినా ఉద్యోగులకు అందని జీతాలు: గొల్లపల్లి

అమలాపురం పట్టణంలో కలెక్టరేట్ వద్ద ఉపాధ్యాయ సంఘాల వారు చేస్తున్న దీక్షా శిబిరాన్ని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు సందర్శించి సమస్యలను తెలుసుకుని సంపూర్ణ మద్దతు తెలిపారు. గొల్లపల్లి మాట్లాడుతూ ఒకటో తేదీ వెళ్లి ఏడు రోజులు గడిచినా ఇప్పటి వరకు జీతాలు ఇవ్వకపోవడం ప్రభుత్వ అసమర్థతను తెలియజేస్తుందని అన్నారు. సీపీఎస్ పేరుతో ఉపాధ్యాయులను మోసం చేసి ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఉపాధ్యాయులతోపాటు ఉద్యోగులను, సామాన్య ప్రజల్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు.

ఆగ్రహం

### ఉపాధ్యాయులను అవమానించడమే

ఎన్నికల ప్రక్రియలో ఉపాధ్యాయులు పాల్గొనడం అనాదిగా వస్తుందని, ఎన్నికల విధుల నుంచి ఉపాధ్యాయులను తప్పించాలని జగన్మోహన్ రెడ్డి ప్రయత్నించడం ఉపాధ్యాయులను అవమానించడమేనని గొల్లపల్లి అన్నారు.

నిజం

### 'జయహో బిసి' పేరుతో మోసం: టిడిపి నిరసన

జయహో బిసి పేరిట జగన్మోహన్ రెడ్డి బిసిలను మోసం చేస్తున్నందుకు నిరసన తెలియజేస్తూ జాయింట్ కలెక్టర్‌కు రాజమహేంద్రవరం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి కె.ఎస్ జవహర్ వినతి పత్రం అందచేశారు. జవహర్‌తో పాటు ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని, గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ మద్దిపాటి వెంకట రాజు, రాష్ట్ర టిడిపి సీనియర్ నాయకులు గన్ని కృష్ణ, జిల్లా టిడిపి కార్యదర్శి ఆళ్ల గోవింద్, రాష్ట్ర టిడిపి శెట్టి బలిజ సంఘం కన్వీనర్ కుడిపూడి సత్తిబాబు, టిడిపి సీనియర్ నాయకులు కరుటూరి సతీష్, వేగి చిన్నా తదితరులు పాల్గొన్నారు.



LISTEN

ఇదేం ఖర్మ బిసిలకు కార్యక్రమంలో భాగంగా ఏలూరు పార్లమెంట్ బిసి సెల్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న బిసి సెల్ నేతలు

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/

పేదల సంక్షేమం పేరుచెప్పి దోపిడీకి దిగిన దగాకోరు ప్రభుత్వమిది. నాపై బురద చల్లాలని చూస్తున్నారు. చివరికి వారే బురదలో కూరుకుపోతున్నారు.

– ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాజీ మంత్రి



సంక్షిప్తంగా..

నిరసన

## బీసీలను అన్ని రకాలుగా మోసం చేశారు : టిడిపి

జగన్ సీఎం అయిన నాటి నుంచి బీసీలను అన్ని రకాలుగా మోసం చేస్తున్నారని, వారిపై భౌతిక దాడులకు, అరెస్టులకు పాల్పడుతూ బీసీ సభ నిర్వహించడం సిగ్గుచేటని టిడిపి బీసీ సెల్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు కాకు మల్లికార్జున యాదవ్ అన్నారు. బెజవాడలో బీసీ సభ నిర్వహించడం హాస్యాస్పదమన్నారు. విజయవాడలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన నిరసన కార్యక్రమం చేపట్టారు.

ప్రదర్శన

## సీఎం జగన్‌కు బీసీలే తగిన బుద్ధి చెబుతారు

బీసీలను అణగదొక్కుతున్న ముఖ్యమంత్రి జగన్‌కు ప్రజలు బుద్ధిచెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. 'ఇదేం ఖర్మ బీసీలకు' కార్యక్రమంలో భాగంగా బీసీలకు జరుగుతున్న అన్యాయంపై టీడీపీ ఆధ్వర్యంలో నందిగామలో ర్యాలీ నిర్వహించారు. సౌమ్య మాట్లాడుతూ సమాజంలో అత్యధికులైన బీసీలు వైసిపి పాలనలో వివక్షకు గురవుతున్నారన్నారు.అనంతరం ఆర్డీవో రవీంద్రరావుకు వినతిపత్రం అందజేశారు.

ప్రచారం

## వినుకొండలో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి..'

టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షుడు, వినుకొండ నియోజకవర్గ ఇన్‌చార్జి జీవీ ఆంజనేయులు ఆదేశాల మేరకు వినుకొండలో బుధవారం 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని నీలగంగవరం గ్రామంలో ప్రతి ఇంటికీ వెళ్లిన టిడిపి నాయకులు, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. జగన్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# తుఫాను హెచ్చరికలతో భయంభయం హడావుడిగా కోతలు ప్రారంభం

ఆందోళన

తుఫాను హెచ్చరికలతో తీరప్రాంత రైతుల్లో ఆందోళన మొదలైంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల గురువారం నుంచి మూడు రోజులు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లోని రైతులు కంటి మీద కునుకు లేకుండా ఉన్నారు. ఎక్కడ వర్షాలు కురుస్తాయోనన్న భయంతో హడావుడిగా కోతలు మొదలుపెట్టారు. ప్రభుత్వం కొనుగోళ్ల ప్రక్రియ ఇంకా పూర్తికాకపోవడంతో ప్రైవేట్ వ్యాపారులవైపు పరుగులు పెడుతున్నారు. ఆలస్యమైతే పంట పొలంలోనే పాడైపోతుందనే ఉద్దేశంతో కోతలు చేపడుతున్నారు. గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో 1.96 లక్షల హెక్టార్లలో వరి సాగైంది. ధాన్యం కొనుగోలు ప్రక్రియ మొదలైనా మందకొడిగానే సాగుతోంది. ప్రభుత్వం నిర్దేశించిన శాతం కంటే ధాన్యంలో ఎక్కువ తేమశాతం ఉండటంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులకు విక్రయిస్తున్నారు. వర్ష సూచన నేపథ్యంలో ఈ పనులు మరింత వేగవంతమయ్యాయి. ఎలాగైనా వర్షం నుంచి పంటను కాపాడుకోవాలని ప్రయత్నిస్తున్నారు.

ఆవేదన

### ఆరబెట్టుకునే ఏర్పాట్లు ఏవీ..?

వాతావరణం చల్లగా ఉండటంతో ధాన్యం ఆరబెట్టుకునే వెసులుబాటు ప్రభుత్వం కల్పించలేదు. కోతలు పూర్తయ్యాక ఐదు రోజులు ఎండబెడితేనే ధాన్యంలో తేమశాతం 17కు చేరుతుందని రైతులు చెబుతున్నారు.



LISTEN

'ఇదేం ఖర్మ బీసీలకు' కార్యక్రమం బుధవారం మచిలీపట్నంలో జరిగింది. నాయకులు కొనకళ్ల నారాయణరావు, అర్జునుడు, బోడె ప్రసాద్, కాగిత కృష్ణప్రసాద్, రావి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



LISTEN

బెజవాడలో వైసిపి బీసీ సభ నేపథ్యంలో బుధవారం పోలీసులు టిడిపి నేత బుద్దా వెంకన్నను హౌస్ అరెస్ట్ చేశారు. దీంతో ఆయన ఇంటి వద్దే నిరసన చేపట్టారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

ప్రణాళిక

## చంద్రబాబు పర్యటన ఏర్పాట్లపై సన్నాహక సమావేశం

ఈ నెల 8, 9 తేదీల్లో బాపట్లలో జరగనున్న టిడిపి అధినేత చంద్రబాబు సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి మహ్మద్ నసీర్ అహ్మద్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గుంటూరు జిల్లా టిడిపి కార్యాలయంలో బుధవారం చంద్రబాబు పర్యటన ప్రత్యేక సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మహ్మద్ నసీర్ అహ్మద్ మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీన బాపట్లలో ప్రవేశించే చంద్రబాబుకు ఘన స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన బహిరంగ సభకు హాజరుకావాలన్నారు. బాపట్ల ప్రాంతాన్ని పసుపుమయంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. చంద్రబాబు పర్యటనను సమష్టిగా విజయవంతం చేద్దామన్నారు. అనంతరం చంద్రబాబు పర్యటన ఏర్పాట్ల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్, మాజీ ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్, రాష్ట్ర బీసీ సెల్ నాయకులు మ్యాని పలు సూచనలు ఇచ్చారు. తూర్పు నియోజకవర్గ ముఖ్య నాయకులు, రాష్ట్ర నాయకులు, కార్పొరేటర్లు కార్పొరేటర్ అభ్యర్థులు, పార్లమెంట్ నాయకులు, డివిజన్ ప్రెసిడెంట్, సెక్రటరీలు, నగర నాయకులు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

వైసీపీకి చెందిన సర్పంచులే ధర్నాలు చేస్తున్నారు అంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రగల్భాలు పలకడమే తప్ప, జగన్ ముందు మాట్లాడలేరు.
- ముత్తుముల అశోక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ప్రతినిధి



## సంక్షిప్తంగా

ఆందోళన

### 'ఇదేం ఖర్మ బీసీలకు' నిరసన

ఇదేం ఖర్మ బీసీలకు కార్యక్రమంలో భాగంగా బాపట్ల జిల్లా రేపల్లెలో బుధవారం టీడీపీ శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టారు. స్థానిక రైల్వేస్టేషన్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. అధికార పార్టీ అరాచకాలను ప్రజలకు తెలియజేశారు. ఆర్డీవో కార్యాలయంలో ఏఏవోకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.

తెలుసుకోండి

### టీడీపీ హయాంలోనే బీసీలకు ప్రాధాన్యం

ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా కలువాయి మండలంలోని మాదన్నగారిపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పాల్గొన్నారు. వైసీపీ ప్రభుత్వం బీసీలకు ఏం చేసిందని బీసీ సభ నిర్వహిస్తారని ప్రశ్నించారు. టీడీపీ హయాంలోనే బీసీలకు ప్రాధాన్యత దక్కిందని అన్నారు. స్థానికులు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు.

ఇదే ప్రతిజ్ఞ

### వచ్చే ఎన్నికల్లో జగన్‌ను ఇంటికి సాగనంపుదాం

మూడున్నరేళ్లలో బీసీలను అణగదొక్కుతూ, వారికి అందాల్సిన అందనీయకుండా కుట్రలు పన్నిన సీఎం జగన్‌ను రాబోయే ఎన్నికల్లో ఇంటికి సాగనంపుతామని కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. బీసీలకు జరుగుతున్న అన్యాయానికి నిరసనగా టీడీపీ ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన బీసీలకు' కందుకూరులో నిర్వహించారు.



LISTEN

డిప్యూటీ తహాశీల్దార్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పొన్నెబోయిన చెంచెలబాబు తదితరులు

# రామచంద్ర యాదవ్ ఇంటిపై వైసీపీ మూకల దాడి దుర్మార్గం

ఏం చేద్దాం

బీసీ నాయకుడు రామచంద్ర యాదవ్ ఇంటిపై వైసీపీ మూకల దాడి దుర్మార్గమని ఉదయగిరి జడ్పీ మాజీ చైర్మన్, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పొన్నెబోయిన చెంచలబాబు యాదవ్ ధ్వజమెత్తారు. నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరి తహసిల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం స్థానిక టీడీపీ నాయకులతో కలిసి కొద్దిసేపు నిరసన చేశారు. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చెంచల బాబు యాదవ్ మాట్లాడుతూ టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడు సూచనల మేరకు టీడీపీ ఆధ్వర్యంలో నిరసన చేస్తున్నామన్నారు. పుంగనూరులో వైసిపి నాయకులు పోలీసులను అడ్డం పెట్టుకుని బీసీ నాయకుడు రామచంద్ర యాదవ్ ఇంటిని ధ్వంసం చేశారని మండిపడ్డారు. రైతు సమస్యలపై సదస్సు నిర్వహించడం తప్పా? అని ప్రశ్నించారు. ప్రశ్నిస్తే దాడి చేయడమే వైసీపీ నేతలకు తెలిసిన రాజకీయమా? అంటూ నిలదీశారు. ఓ వైపు బీసీ నేతలపై దాడి చేసి మళ్లీ బీసీ సభ అంటూ డ్రామాలు ఆడటం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. బీసీల హక్కుల్ని హరిస్తూ బీసీల సభలు పెట్టడం వైసీపీ లాంటి డ్రామా పార్టీకే చెందిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇదేం ఖర్మ

### బీసీలపై దాడులు జరగడం దారుణం

బీసీలపై జరుగుతున్న దాడుల్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని చెంచలబాబు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం ఇలానే ప్రవర్తిస్తే వచ్చే ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డికి కచ్చితంగా ప్రజలు బుద్ధి చెబుతారని పేర్కొన్నారు.




LISTEN

బలహీన వర్గాల సమస్యలపై ప్రకాశం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న టీడీపీ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు బాలాజీ, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామచర్ల, కొండేపి ఎమ్మెల్యే స్వామి, విజయ్‌కుమార్

### చంద్రబాబు సీఎం కావాలని ప్రజల ఎదురుచూపు

టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని,రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారని నరసరావుపేట నియోజకవర్గంలో టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా రొంపిచర్ల మండలం తుంగపాడు, అన్నవరం గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలకు వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను తెలియజేశారు. ఆయన వెంట పెద్ద సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



సొంతంగా తమ కాళ్లపై తాము నిలబడుతున్న చిరు వ్యాపారులను కూడా వైసిపి వదిలిపెట్టట్లేదు. రాష్ట్ర ప్రభుత్వం వేస్తున్న పన్నులతో వ్యాపారులు హడలెత్తిపోతున్నారు.

- అమీర్‌బాబు, కడప నియోజకవర్గ ఇన్‌చార్జి

## సంక్షిప్తంగా..

అగ్రహం

### అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బీసీలకు అన్యాయం

టిడిపి తిరుపతి నియోజకవర్గ ఇన్‌చార్జి సుగుణమ్మ ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన బీసీలకు' కార్యక్రమం బుధవారం తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగింది. సుగుణమ్మ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సీఎం జగన్ బీసీలకు అన్యాయం చేస్తూనే ఉన్నారన్నారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. టీడిపి శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌చార్జి బొజ్జల సుధీర్, బీసీ నేతలు పాల్గొన్నారు.

ఆందోళన

### అన్యాయం చేసి బహిరంగ సభలు పెట్టడం విడ్డూరం

'ఇదేం ఖర్మ మన బీసీలకు' కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉమ్మడి చిత్తూరు జిల్లా, చిత్తూరులో కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా టీడిపి నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీడిపి మదనపల్లె నియోజకవర్గ ఇన్‌చార్జి దొమ్మలపాటి రమేశ్ మాట్లాడుతూ బీసీలకు అన్యాయం చేసి బీసీ సభలు నిర్వహించడం విడ్డూరంగా ఉందన్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.

ఆవేదన

### వైసిపి ఖర్మ నుంచి రాష్ట్రాన్ని కాపాడుకుందాం..

వచ్చే ఎన్నికల్లో చంద్రబాబుకు ఓటు వేసి వైసిపి ఖర్మ నుంచి రాష్ట్రాన్ని కాపాడుకుందామని టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ఆర్.పవన్‌కుమార్ గౌడ్ అన్నారు. గుంతకల్లు నియోజకవర్గంలోని పామిడి మండలం 12వ యూనిట్ ఎద్దులపల్లి గ్రామంలో బుధవారం 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని చేపట్టారు. పవన్‌కుమార్ గౌడ్ ప్రతి ఇంటికీ తిరుగుతూ జగన్ పాలనలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు.



LISTEN

తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి సుగుణమ్మ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం 43వ డివిజన్ స్థానిక సప్తగిరి నగర్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు పాల్గొన్నారు.

మండిపాటు

### బీసీలంతా భోరుమంటుంటే, బెజవాడలో సభలా?

రాష్ట్రంలోని బీసీలంతా 'ఇదేం ఖర్మ' అని భోరుమంటుంటే, వైసిపి నేతలు విజయోత్సవ సభలు నిర్వహించడం సిగ్గుచేటని టిడిపి డోన్ నియోజకవర్గ ఇన్‌చార్జి ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు. వైసిపి పాలనలో బీసీలకు జరుగుతున్న అన్యాయంపై కర్నూలు జిల్లాస్థాయి బీసీ కమిటీ నాయకులు, బీసీ సాధికార సమితి కమిటీ సభ్యులతో బుధవారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీల అభ్యున్నతి కోసం వెచ్చించాల్సిన రూ.34 వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులు మళ్లించడం ద్రోహం కాదా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

# జాతీయ రహదారి విస్తరణకు గ్రహణం; అడుగడుగునా నిర్లక్ష్యం

ముందుకు సాగని పనులు..

రూ.కోట్ల నిధులు నిరుపయోగం

అన్నమయ్య జిల్లాలో జాతీయ రహదారుల విస్తరణ పనులు ముందుకు సాగట్లేదు. దాదాపు రూ.350 కోట్లతో రాయచోటి నుంచి నంద్యాల జిల్లా కోవెలకుంట్ల వరకు జాతీయ రహదారి విస్తరణ పనులకు శ్రీకారం చుట్టారు.
వేంపల్లె-రాయచోటి జాతీయ రహదారిలో లక్కిరెడ్డి పల్లె నుంచి పాయలోపల్లె వరకు రెండు వరుసల రహదారిగా అభివృద్ధి చేశారు. ఇందులో భాగంగా రెండు భారీ వంతెనలు నిర్మించాల్సి ఉంది. కానీ పనులన్నీ ఎక్కడివక్కడే ఉన్నాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సుమారు 50 కిలోమీటర్ల మేర రహదారిని తవ్వేసి కంకర, మట్టి అలాగే వదిలేశారు. దీంతో అటుగా రాకపోకలు సాగించే వాహనదారులపై దుమ్ము పడుతోంది. లక్కిరెడ్డిపల్లెలో 28 కిలోమీటర్ల వరకు భూములు సేకరించిన అధికారులు నిర్వాసితులకు నష్టపరిహారం మాత్రం ఇవ్వలేదు. సుమారు 350 మందికి ఇంకా పరిహారం ఇవ్వాల్సి ఉంది. అలాగే, రోడ్లపై ఎక్కడపడితే అక్కడ కంకర వదిలేయడంతో ప్రమాదాలు కూడా సంభవిస్తున్నాయి. వాహనదారులు గాయాల పాలవుతున్నారు.

ఎప్పటికో..

### అటవీశాఖ నుంచి అనుమతి నో..

జాతీయ రహదారి విస్తరణ భూముల్లో కొంతభాగం అటవీ శాఖ పరిధిలో ఉన్నాయి. భూములు తీసుకునేందుకు అధికారులు ప్రతిపాదనలు పంపినా ఆ శాఖ నుంచి ఇంతవరకు అనుమతులు రాలేదు.



LISTEN

'ఇదేం ఖర్మ బీసీలకు' కార్యక్రమంలో భాగంగా బుధవారం పులివెందులలో ర్యాలీగా వెళుతున్న టీడీపీ నాయకులు

# రాష్ట్రీయం

చైతన్యరథం
https://www.telugudesam.org/

"నేను జగన్‌లా పారిపోయేవాడిని కాను. జగన్ ప్యాలెస్ పిల్లి. అతనికి టార్గెట్ నేనే. అందుకే నాపై అసత్య ఆరోపణలు చేస్తున్నారు. ఇప్పటి వరకు ఏ ఒక్కటీ నిరూపించలేకపోయారు.
– నారా లోకేశ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి





LISTEN

ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకోవడమే నాయకుని లక్షణం. మంగళగిరి నియోజకవర్గంలో లోకేశ్ గడప గడపకూ తిరుగుతూ ప్రభుత్వ పట్టించుకోకపోయిన వారి అవసరాలు తీరుస్తున్నారు.

నాయకుడంటే..!

## లోకేష్‌కు నిబద్ధతే ఆయుధం

అనునిత్యం ప్రజలతోనే మమేకం
రాజకీయాలకు అతీతంగా ప్రజా సేవ

రాజకీయాల ద్వారా సంక్రమించే అధికారాన్ని అనుభవించటానికి కొందరు నాయకులు వుంటారు. రాజకీయాలతో నిమిత్తం లేకుండా ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటు వారిని వెన్నంటి వుండే నాయకులు మరి కొందరుంటారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రెండో తరహా నాయకునిగా తనను తాను నిరూపించుకుంటున్నారు. అనుక్షణం ప్రజాసేవలో మమేకం కావటం, అవసరార్ధుల కన్నీరు తుడవడంలో ఎంతో సంతృప్తి వుంటుంది. అందుకే లోకేష్ ఆ మార్గాన్ని ఎంచుకున్నారు. కక్ష సాధింపు రాజకీయాలకు పెద్ద పీట వేస్తున్న వర్తమాన పరిస్థితుల్లో లోకేష్ అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. ఎంతోమంది నాయకులు ఓటమి పాలైన అనంతరం నియోజకవర్గం వైపు కన్నెత్తి చూడని సంఘటనలున్నాయి. అయితే లోకేష్ అందుకు భిన్నంగా గత ఎన్నికలలో తనను ఓడించిన మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు సేవ చేయుటం ద్వారా వారి హృదయాలలో స్థానాన్ని మరింత పదిలపరచుకుంటున్నారు. మంగళగిరి నియోజకవర్గంలో గడప గడపకు తిరుగుతూ పలు రకాల సేవా కార్యక్రమాలు అమలు జరుపుతున్నారు. అన్న క్యాంటీన్‌లు ఏర్పాటు చేయటం ద్వారా పేదలకు పట్టెడన్నం పెట్టే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆ క్రమంలోనే మరో మంచి కార్యక్రమాన్ని తలపెట్టారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆరోగ్యానికి వున్న ప్రాధాన్యం గుర్తించిన లోకేష్, తన నియోజకవర్గ పరిధిలో ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అందరికీ ఆరోగ్యం అనే ఆశయంతో సంజీవని ఆరోగ్య రథం పేరుతో ఒక సంచార వైద్యశాలను ప్రారంభించారు. ఈ ఆరోగ్య రథంలో ఒక వైద్యునితో పాటు ఫార్మసిస్ట్, నర్సు, కాంపౌండరు, అందుబాటులో వుంటారు. ఈ సంజీవని రథం గ్రామాలలో తిరుగుతూ ప్రతి ఒక్కరికీ రెండు వందలకు పైగా రోగ నిర్ధారణ పరీక్షలు చేస్తుంది. నిర్ధారణ పరీక్షల అనంతరం అవసరమైన వారికి మందుకు ఉచితంగా పంపిణీ చేస్తారు.

ఇబ్బందులు

## అధికార పార్టీ సేవలో తరిస్తున్న ఆర్టీసీ

ప్రయాణీకులకు మెరుగైన సేవలందించాల్సిన ఏపీఎస్ ఆర్టీసీ అధికార పార్టీ సేవలో తరిస్తోంది. అధికార పార్టీ విజయవాడలో తలపెట్టిన బీసీ సభకు పెద్ద సంఖ్యలో బస్సులను ఏర్పాటుచేసి ప్రయాణీకులను రోడ్డుపాలు చేసింది. రాష్ట్రంలో మొత్తం 11,214 ఆర్టీసీ బస్సులుంటే నిత్యం 10,374 బస్సులు వివిధ మార్గాలలో తిరుగుతుంటాయి. అధికార పార్టీ ఏర్పాటు చేసిన సభకు దాదాపు 1,630 బస్సులను సమకూర్చటంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. వివిధ మార్గాలలో బస్సుల నిలిపివేత గురించి ముందస్తు సమాచారం సైతం లేకపోవటంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సభజరిగిన ఒక్కరోజే గాక మూడురోజులపాటు అందుబాటులో వుండే అవకాశం లేదు.

ఇదేం ఖర్మ

## రాష్ట్రంలో నిరంకుశ పాలన: గిడ్డి ఈశ్వరి

రాష్ట్రంలో నిరంకుశ పాలన కొనసాగుతోందని మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు. పాడేరు నియోజకవర్గంలో జికె వీధి, చింతపల్లి, జి.మాడుగుల, పాడేరు మండలంలో వంతాడపల్లి, తుంపాడ, కుజ్జెలి పంచాయతీల్లో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలు ఎండగట్టారు. ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు.



పరిష్కారం

## కొత్తవలసలో ఇంటింటా ప్రచారం

కొత్త వలస గ్రామంలో టిడిపి 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా ఇంటింటా ప్రచారం చేపట్టింది. జగన్ పాలనలో ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి విశాఖ పార్లమెంట్ ఇన్‌చార్జీ శ్రీభరత్ మాట్లాడుతూ చంద్రబాబు ద్వారా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామన్నారు. అనంతరం రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు.

## ఉపాధ్యాయుల బకాయిలు విడుదల చేయాలి: టిడిపి

ఉపాధ్యాయుల బకాయిలు వెంటనే విడుదల చేయాలని మాజీ ఎంపి కొనకళ్ల నారాయణ డిమాండ్ చేశారు. మచిలీపట్నంలో ఉపాధ్యాయులు నిర్వహిస్తున్న నిరసన దీక్ష శిబిరాన్ని సందర్శించారు. ఆయన మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సర్కారీ బడుల విలీనం పేరిట ఉపాధ్యాయుల సర్దుబాటు నిలిపివేయడంతో పాటు, బకాయిలను తక్షణమే విడుదల చేయాలన్నారు. నిరసన తెలియచేస్తున్నా ఉపాధ్యాయులకు తమ సంఘీభావం ప్రకటించారు.



LISTEN

దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించిన కొనకళ్ల, బోడే ప్రసాద్, టిడిపి నాయకులు

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

1935



ప్రముఖ హిందీ చలనచిత్ర నటుడు ధర్మేంద్ర పుట్టినరోజు. రాజస్థాన్‌లోని బికనీర్ నుంచి ఒకసారి ఎంపీగా ఎన్నికయ్యారు.

40 వసంతాల తెలుగుదేశం

చైతన్యరథం

గురువారం, 8 డిసెంబర్ 2022

1923 100 2023

పుట్టినరోజు

ఎన్‌టి రామారావు



కొన్ని వర్గాలకే పరిమితమైన వరి అన్నాన్ని పేదలకు అందించాలనే లక్ష్యంతో 1983లో రూ.2కే కిలో బియ్యం పథకాన్ని ప్రారంభిస్తున్న అప్పటి ముఖ్య మంత్రి ఎన్టీఆర్

## ఉపాధ్యాయుల కొరత ఇప్పుడు గుర్తొచ్చిందా?

రాష్ట్రంలో వైసీపీ పాలన ఎలా ఉందో విద్యాశాఖ పనితీరు చూస్తే తెలుస్తుంది. మరో మూడు నెలల్లో పదో తరగతి విద్యార్థులకు పరీక్షలు మొదలుకానున్నాయి. అధికారులకు ఇప్పుడు టీచర్ల కొరత గుర్తుకొచ్చింది. ఎనిమిది నెలలు తీరిగ్గా కూర్చుని ఇప్పుడు హడావుడిగా సర్దుబాటు మొదలు పెట్టారు. సర్దుబాటు తర్వాత కూడా వందల సంఖ్యలో టీచర్ల కొరత ఉండే అవకాశం ఉంది. కొరత ఉన్నచోట ఎస్జీటీలను సర్దుబాటు చేయాలన్న ప్రతిపాదన ఉంది. టీచర్ల కొరత ఇప్పటికిప్పుడే గుర్తొచ్చినట్టు ఈ నెల 8లోగా సర్దుబాటు కార్యక్రమాన్ని ముగించాలని ఉన్నత అధికారాలు ఆదేశాలిచ్చి చేతులు దులుపుకున్నారు. ఏం చేయాలో తెలియక జిల్లా అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఎలా చేయాలంటూ మల్లగుల్లాలు పడుతున్నారు. ఏ జిల్లాలో ఎన్ని ఖాళీలు ఉన్నాయన్న లెక్కలైతే పెద్ద సార్ల నుంచి అందాయి. జిల్లాల్లో ఎన్ని తంటాలు పడినా సర్దుబాటు సాధ్యం కావడం లేదు. ఎస్జీటీలను సర్దుబాటు చేయాలని అధికారులు భావిస్తున్నా అందుకు వారు ససేమిరా అంటున్నట్టు సమాచారం. జిల్లాల వారీగా ఎస్జీటీలు ఎంత మంది ఉన్నారన్న సమాచారం లేదు. సర్దుబాటుతో సరికొత్త సమస్యలు వచ్చేలా ఉన్నాయని విద్యాశాఖ అధికారులే అంగీకరిస్తున్నారు. సబ్జెక్టు టీచర్లు లేక దాదాపు 8 నెలల నుంచి పాఠశాలల్లో బోధన కుంటుపడింది. ఈ విషయాన్ని ఎన్నిసార్లు పాలకులకు మొరపెట్టుకున్నా ఆలకించనేలేదట. ఎలాగూ టెన్త్ విద్యార్థులకు సబ్జెక్టు టీచర్లు లేకుండానే విద్యా సంవత్సరం గడిచిపోయింది.

## వైసిపికి ఒకేరోజు రెండు షాక్‌లు

వైసిపికి ఒకే రోజు రెండు గట్టి దెబ్బలు తగిలాయి. బుధవారం నాడు విజయవాడలో వైసిపి 'జయహో బిసి' పేరుతో ఏర్పాటు చేసిన సభ అట్టర్ ఫ్లాప్ అయింది. ఈ సభను విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులు సర్వశక్తులు ఒడ్డినా ఫలితం కనిపించలేదు. సభకు జగన్ రాకముందే జనం వెళ్లిపోవడం ప్రారంభించారు. ఆయన వచ్చేసరికి జనం పల్చబడటంతో పార్టీ శ్రేణులు కంగు తిన్నాయి. అలాగే రాజ్యసభ ప్యానల్ వైస్ చైర్మన్‌ల జాబితా నుంచి విజయసాయి రెడ్డి పేరును రాజ్యసభ చైర్మన్ తొలగించారు. డబుల్ షాక్‌తో వైసిపి ఉక్కిరి బిక్కిరి అయిందని చెప్పాలి.

## తెలుగుదేశం హయాంలోనే బీసీ సాధికారికత




ఎస్.ఎస్.ప్రసాద్

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే వెనుకబడిన తరగతులకు సాధికారికత చేకూరింది. ఓట్ల కోసం చేపట్టే కంటి తుడుపు చర్యలు కాకుండా బిసి వర్గాల జీవన ప్రమాణాలు మెరుగుపరచి అన్ని రంగాలలో ప్రాతినిధ్యం పెంపునకు టిడిపి దోహదం చేసింది. బీసీలు ఆది నుంచి తెలుగుదేశానికి వెన్నెముకగా నిలిచారు. నాడు ఎన్టీఆర్ నుంచి నేడు చంద్రబాబు వరకు బీసీల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారు. పటేల్, పట్వారీ వ్యవస్థ కింద మగ్గిపోతున్న బడుగులకు ఎన్టీఆర్ విముక్తి కల్పించారు. అందుకే నేటికీ



తెలంగాణలో ఎక్కువ మంది ఆయనను దైవంగా భావిస్తుంటారు. చంద్రబాబు హయాంలో బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల కల్పన నుంచి మరెన్నో విధాలుగా ప్రోత్సాహమందించారు. పాలనలో భాగస్వామ్యం కల్పించేందుకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చారు. ఉత్తరాంధ్ర బీసీ నాయకుడు ఎర్రన్నాయుడుకు కేంద్ర మంత్రి పదవి అవకాశం ఇవ్వడంతో పాటు రాష్ట్ర మంత్రి వర్గంలోనూ ప్రాధాన్యమిచ్చారు. ప్రస్తుతం వివిధ పార్టీలలో బిసి నాయకులుగా చెలామణి అవుతున్న ఎంతోమంది చంద్రబాబు నాయకత్వంలో ఎదిగిన వారే. ఆయన హయాంలోనే చేతి వృత్తులు జీవం పోసుకొని కళకళలాడాయి. వివిధ కార్పొరేషన్ల ఏర్పాటేగాక దండిగా నిధులు కేటాయించారు. స్థానిక సంస్థలలోనూ బీసీ ప్రాధాన్యం గణనీయంగా పెరిగింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు రెండింటిలోనూ పార్టీ పగ్గాలు బీసీలకు చెందిన కింజరపు అచ్చెన్నాయుడు, కాసాని జ్ఞానేశ్వర్‌లకు అప్పగించడం, ఆ వర్గాలకు టీడీపీ ఏ మేరకు ప్రాధాన్యం ఇస్తున్నదో అవగతమవుతోంది. పార్టీలో అత్యున్నత విధాన నిర్ణాయక మండలిలోనూ బీసీలకు స్థానం కల్పించటం టిడిపికి వున్న చిత్తశుద్ధిని తెలియచేస్తుంది. కేవలం బిసి వర్గాలే కాకుండా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల సాధికారతకు కృషి చేస్తున్నది తెలుగుదేశం పార్టీయే అనడంలో సందేహం లేదు.

WATCH

LISTEN

# ప్రజావాణి

చైతన్యరథం
https://www.telugudesam.org/

వైసిపి ప్రభుత్వం బీసీలకు తీరని అన్యాయం చేసింది. బీసీ కార్పొరేషన్ల ఏర్పాటు చేసి వాటి మీద పెత్తనం రెడ్లకు కట్టబెట్టారు. ఈ ప్రభుత్వం కక్షతో వ్యవహరిస్తోంది.
- బోండా ఉమామహేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే



## ఏమన్నారంటే



### బీసీ గర్జన పేరుతో మోసం చేస్తున్న జగన్: కొల్లు

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ ద్రోహి అని టిడిపి మాజీమంత్రి కొల్లు రవీంద్ర విమర్శలు గుప్పించారు. బీసీ గర్జన పేరుతో బీసీలను మోసం చేస్తున్నారన్నారు. బీసీల ప్రాణాలతో వైఎస్సార్ కాంగ్రెస్ పునాది వేసుకుందన్నారు. జగన్ కొద్ది మంది బీసీలకు పదవుల బిస్కెట్ వేసి కుక్కల్లా మొరిగిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బీసీలకు విదేశీ విద్య అందించామని గుర్తుచేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పేరు మార్చి విద్యా దీవెన పేరుతో విద్యార్థులను మోసం చేశారన్నారు. గత ప్రభుత్వం హయాంలో 16 లక్షల మందికి ఫీజు రీయింబర్స్‌మెంట్ అందించామని తెలిపారు.



### బీసీలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చింది చంద్రబాబే: బుద్దా

బీసీలకు అత్యధిక ప్రాధాన్యత చంద్రబాబు ఇచ్చారని టిడిపి నేత బుద్దా వెంకన్న అన్నారు. బీసీలను ఉన్నత స్థాయికి తీసుకెళ్ళింది చంద్రబాబు అని గుర్తుచేశారు. చంద్రబాబు రోడ్ షోలలో బీసీలు ఎక్కువగా పాల్గొంటున్నారనే జయహో బీసీ సభ నిర్వహిస్తున్నారని విమర్శించారు. కలెక్టరేట్‌లో మెమొరాండం ఇవ్వడానికి బయలు దేరితే పోలీసులు ఆపారన్నారు. బీసీలకు అన్యాయం జరుగుతోందని కలెక్టర్‌కు మెమొరాండం ఇస్తే వాళ్ళకేమవుతుందని ప్రశ్నించారు. బీసీలపై పెట్టిన అక్రమ కేసులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కలెక్టర్‌ను కలిసే అర్హత పోలీసులు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.



### బీసీల మీద జగన్‌ది కపట ప్రేమే: ధూళిపాళ్ల నరేంద్ర

బీసీల మీద జగన్మోహన్‌రెడ్డి చూపిస్తున్నది కపట ప్రేమేనని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర అన్నారు. జనాభాలో 50 శాతం పైగా ఉన్న వెనుకబడిన తరగతుల (బీసీ)కు గత మూడున్నర సంవత్సరాల నుండి తీవ్రమైన అన్యాయం జరుగుతోందన్నారు. చేతివృత్తులు, కుల వృత్తులు చేసుకుంటూ జీవనం పొందే బీసీల అభివృద్ధి, పురోభివృద్ధి మృగ్యమైపోయింది. బీసీలు హక్కుగా పొందాల్సిన సబ్ ప్లాన్ నిధుల నుండి, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల వరకు ప్రతి అంశంలో నిరాదరణకు, దగాకు గురవుతున్నారన్నారు.



### టిడిపితోనే బీసీలకు రాజ్యాధికారం: కొనకళ్ల నారాయణ

తెలుగుదేశం పార్టీతోనే బీసీలకు రాజ్యాధికారం కల్పించిందని మాజీ ఎంపి కొనకళ్ల నారాయణ అన్నారు. కృష్ణాజిల్లా కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాలైన బీసీలకు మొట్టమొదటి రాజకీయ అవకాశం కల్పించింది తెలుగుదేశం పార్టీనే అన్నారు. చంద్రబాబు హయాంలో విదేశీ విద్య కోసం ఆర్థిక సాయం చేశారన్నారు. అలాగే బీసీలకు నిలదొక్కుకోవడానికి సబ్సిడీపై రుణాలిచ్చిన ఘనత చంద్రబాబుదే అన్నారు. జగన్ ప్రభుత్వంలో బీసీలకు అన్యాయం జరుగుతోందన్నారు. అంతేకాకుండా 26 మంది బీసీలను పొట్టనపెట్టుకున్నారని మండిపడ్డారు.

## ఇదేం ఖర్మ




LISTEN

జగన్ ప్రభుత్వంలో పేరుకు మాత్రమే బీసీలకు పదవులు పెత్తనమంతా ముఖ్యమంత్రి సామాజిక వర్గందే.




LISTEN

వైఎస్ జగన్ కుటుంబం ఆది నుంచే బీసీలపై కక్ష చూపిస్తోంది. రాజారెడ్డి హయాంలో బీసీ వ్యక్తిని చంపి హత్యా రాజకీయాలకు తెరలేపారు.

# వదలని విష జ్వరాలు

## ప్రభుత్వాసుపత్రులలో మందుల కరవు




రాష్ట్రంలో విష జ్వరాల పంజా కొనసాగుతోంది. గతేడాదితో పోలిస్తే మలేరియా కొంత తగ్గుముఖం పట్టినా డెంగీ, టైఫాయిడ్, ఇతర వైరల్ జ్వరాలు భారీ స్థాయిలోనే నమోదవుతున్నాయి. రాష్ట్రంలోని ప్రభుత్వాసుపత్రులలో ఓపీ విభాగంలో దాదాపు రోజుకు 100నుంచి 150 కేసుల వరకు జ్వర పీడితుల కేసులు వస్తుండటం ఆందోళన కలిగించే విషయం. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గ్రామీణ ప్రాంతాల్లో గతి తప్పడం వల్ల ఈ పరిస్థితి తలెత్తింది. గతంలో నగరాలు, పట్టణాలలో అధిక కేసులు నమోదైతే ఈసారి గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ కేసులు నమోదవుతున్నాయి. రాష్ట్రంలోని గవర్నమెంట్ హాస్పటల్స్‌లో ఐసీయూలు జ్వర పీడితులతో నిండిపోయాయి. అత్యవసర వైద్యం చేయించుకునే వారిని మాత్రమే జాయిన్ చేసుకుని పరిస్థితి వచ్చింది. దానికి తోడు ఆసుపత్రులలో అవసరమైన మందులు దొరకడం లేదని బాధితులు వాపోతున్నారు. మందులు బయట కొనుక్కోవలసి వస్తోంది. ఆరోగ్యశ్రీ, వైద్యం రంగంలో ఆంధ్ర నెంబర్ వన్ అని ప్రచారం చేసుకుంటున్న ప్రభుత్వం కనీసం మందులు కూడా సరిగా అందించలేకపోతుందని బాధితులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.



# యువత

చైతన్యరథం
https://www.telugudesam.org/

జీవితంలో విజయం సాధించాలంటే కఠోర శ్రమ. నిజాయితీ ఒక్కటే సరిపోదు. దీర్ఘకాలిక విజేత అవ్వాలంటే మాట్లాడే నైపుణ్యాలు కూడా అవసరం. మనం ఇతరులతో మాట్లాడేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి.



హెల్ప్ డెస్క్

## అవగాహనతో లాభాలను యాడ్ చేయొచ్చు

ప్రస్తుతం ప్రకటనలకు ప్రాముఖ్యత పెరిగింది. వ్యాపారం అభివృద్ధి చెందాలంటే ప్రకటనలు ఇవ్వాలి. ఇలాంటి సమయంలో మీరు ఒక యాడ్ ఏజెన్సీ వ్యాపారం ప్రారంభిస్తే లాభాలు పొందే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఎక్కువ పెట్టుబడి అవసరం లేదు. కానీ తెలివి, క్రియేటివిటీ ఉండాలి. ఒక ప్రకటన ఎన్ని విధాలుగా ప్రజలకు అందించవచ్చు? ఎలా అందించాలి? ఏ ప్రాంతంలో ప్రకటనలను ఇవ్వాలి? అనే విషయాలు తెలియడంతో పాటు, ఒక ప్రకటన ఎలా డిజైన్ చేయాలనే ఆలోచన ఉండాలి. ఆఫీస్‌ను 5-10 మంది ఉద్యోగులతో ప్రారంభించవచ్చు. ఈ వ్యాపారంలో తగినంత అవగాహన ఉంటేనే ప్రవేశించండి. లేదా కోర్స్ చేసి చేయండి. అప్పుడే లాభాలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది.

## ఫ్యాషన్ విత్ వింటర్ కేర్

యువత ఫ్యాషన్ వైపు అడుగులు వేస్తోంది. డ్రెస్సింగ్ స్టైల్‌ను ఎప్పటికప్పుడు లేటెస్ట్ ట్రెండ్‌కి తగ్గట్టు ఉండేలా చూసుకుంటుంది. ఎప్పుడూ వేసుకునే వాటికి కాస్త భిన్నంగా ఉండేలా సరికొత్త మోడల్స్‌ను యువత ఎంచుకుంటుంది. వింటర్‌లో చలి నుంచి రక్షణ కోసం రకరకాల స్వెటర్లు మార్కెట్లోకి వస్తున్నాయి. ఉలెన్ హ్యాట్స్‌కు భలే ఆదరణ ఉంటున్నాయి. మంకీ క్యాప్స్ ఎప్పటి నుంచో ఉన్నప్పటికీ వాటిలో కొత్త ప్యాట్రన్లు వచ్చాయి. ఇయర్ మఫ్స్ వాడడం ఇష్టంలేని ఆడవాళ్లు స్టోల్స్‌నే తల మీదుగా చెవులకు కవర్ చేస్తూ మెడచుట్టూ వేసుకుంటే అందానికి అందం. వెచ్చదనానికి వెచ్చదనం ఉంటుంది. బైక్ రైడ్ చేసే అమ్మాయిలకు ఎన్నో రంగుల్లో రకరకాల డిజైన్లలో కాటన్ స్కార్ఫ్‌లూ దొరుకుతున్నాయి. లేత రంగులైతే బయట దుమ్ముధూళికి త్వరగా మాసిపోతాయి. కాబట్టి ముదురు రంగులు ఎంచుకుంటే మంచిది. లేకపోతే డ్రెస్ కలర్ బట్టి సెలక్ట్ చేసుకుంటే మ్యాచింగ్ సరిపోతుంది.



# చదువు

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ అభ్యర్థులు https://ssc.nic.in/ వెబ్‌సైట్ ద్వారా పరీక్ష తేదీల నోటిఫికేషన్‌ను చెక్ చేసుకోవచ్చు.



## పోలీస్ కొలువులకు సిద్ధమా

ఏపీ పోలీసుశాఖ చేపట్టే నియామకాలకు భారీగా పోటీ నెలకొనే అవకాశం ఉంది. కాబట్టి అభ్యర్థులు ఇప్పటి నుంచే రాత పరీక్షలో, ఫిజికల్ టెస్ట్‌లలో రాణించేందుకు కసరత్తు చేయాలి. పోలీస్ నియామక ప్రక్రియలో పరుగు పోటీల్లో ఉత్తీర్ణత సాధించిన వారికి శారీరక సామర్థ్య పరీక్ష (పీఈటీ) నిర్వహిస్తారు. చాలామంది స్ట్రెచింగ్ వర్కవుట్ చేయకుండానే ఈవెంట్స్ ప్రాక్టీస్ చేస్తారు. దీనివల్ల శరీరం త్వరగా అలసిపోవడంతో పాటు నొప్పులు రావడానికి అవకాశాలున్నాయి. రన్నింగ్‌కు ముందు స్ట్రెచింగ్ వర్కవుట్ చేయాలి. రాత్రి నిద్రపోవడం వల్ల కండరాలు రిలాక్స్ స్టేజ్‌లో ఉంటాయి. కాబట్టి ఉదయం స్ట్రెచింగ్ వర్కవుట్ చేయకుండా రన్నింగ్ చేయడం మంచిదికాదు. చాలామంది సరైన అవగాహనలేక ఈవెంట్స్‌లో ఫెయిలవుతున్నారు. పోలీస్ ఉద్యోగం సాధించాలనుకునేవారు ఒక ప్రణాళికను రూపొందించుకొని రోజూ ఉదయం 2 గంటలు ఈవెంట్స్ ప్రాక్టీస్ చేయాలి. ఈవెంట్స్ ప్రతిభను సివిల్ కానిస్టేబుల్ పోస్టుల ఎంపికలో పరిగణనలోకి తీసుకోరు. దీనిలో అర్హత మార్కులు సాధిస్తే సరిపోతుంది. కానీ ఏఆర్, ఏపీఎస్పీ, ఎస్‌ఏఎఫ్, ఎస్ఏఆర్, సీపీసీఎల్ కేటగిరీ పోస్టుల ఎంపికకు ఈవెంట్స్ మార్కులను పరిగణలోకి తీసుకుంటారు.

సమాచారం

## ఏపీలో 6,511 పోలీస్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల

ఆంధ్రప్రదేశ్‌లో పోలీసు నియామకాలకు నోటిఫికేషన్ విడుదలైంది. 6,511 పోస్టులను భర్తీ చేయనున్నారు. మొత్తం 6,100 కానిస్టేబుల్, 411 ఎస్సై పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసింది. వాటిలో 315 ఎస్ఐ, 96 రిజర్వ్ సబ్‌ఇన్‌స్పెక్టర్, 3,580 కానిస్టేబుల్ (సివిల్), ఏపీఎస్పీలో 2,520 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించనున్నారు. కానిస్టేబుల్ పోస్టులకు జనవరి 22న, ఎస్సై పోస్టులకు ఫిబ్రవరి 19న ప్రిలిమనరీ రాత పరీక్ష నిర్వహించనున్నారు. ఎస్ఐ పోస్టులకు డిసెంబరు 14 నుంచి జనవరి 18 వరకు దరఖాస్తులు స్వీకరించగా, ఫిబ్రవరి 19న ప్రిలిమ్స్ పరీక్ష ఉంటుంది. కానిస్టేబుల్, హెూంగార్డులకు 15 శాతం రిజర్వేషన్ కల్పించనుంది. ఏపీఎస్పీ కానిస్టేబుల్ పోస్టులలో హెూంగార్డులకు 25 శాతం రిజర్వేషన్ కల్పించనుంది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దు వివాదానికి సీఎం బొమ్మై కారణం. మహారాష్ట్ర నుంచి కర్ణాటకలోకి ప్రవేశించే వాహనాలపై దాడులు ఆపకుంటే మరోవిధంగా స్పందిస్తాం.
-శరద్‌పవార్, ఎన్‌సిపి అధినేత





# కంప్యూటర్ సాఫ్ట్‌వేర్‌కు జేఈఈ ప్రశ్నపత్రాల బాధ్యత

వచ్చే సంవత్సరం నుంచి జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ మెయిన్ (జేఈఈ), నేషనల్ ఎలిజిబిలిటీ-కమ్-ఎంట్రన్స్ టెస్ట్ (అండర్ గ్రాడ్యుయేట్) కోసం పేపర్లను కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ సెట్ చేస్తుంది. ఎలక్ట్రానిక్ క్వశ్చన్ బ్యాంక్ నుంచి యాదృచ్ఛికంగా ప్రశ్నలను ఎంచుకుంటుంది. ప్రస్తుతం సబ్జెక్టు నిపుణులు ప్రశ్నపత్రాలను సెట్ చేస్తున్నారు. కొత్త విధానంలో ప్రశ్నలను ఎంపిక చేసుకునేటప్పుడు కంప్యూటర్ అనుసరించే అల్గారిథమ్ లేదా నియమాలను సబ్జెక్ట్ నిపుణులు నిర్ణయిస్తారని ఈ పరీక్షలు నిర్వహించే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ అధికారి ఒకరు తెలిపారు. 'ఏ ప్రామాణికం, ఎక్కువ లేదా సగటు, ఎన్ని ప్రశ్నలు అడుగుతారు వంటి నిబంధనలను సబ్జెక్ట్ నిపుణులు రూపొందిస్తా'రని ఎన్‌టీఏ అధికారి తెలిపారు. 'మేము జేఈఈ మెయిన్, నీట్-యూజీకి సంబంధించిన సబ్జెక్టులపై గణనీయమైన క్వశ్చన్ బ్యాంక్‌లను అభివృద్ధి చేశాం. సబ్జెక్ట్ నిపుణులు మరిన్ని ప్రశ్నలను జోడిస్తారు. బ్యాంక్‌లో ఇప్పటికే ఉన్న ప్రశ్నలను సవరించవచ్చు'నని ఆ అధికారి చెప్పారు. 'దీర్ఘకాలంలో ప్రశ్న పత్రాలను సెట్ చేయడంలో మానవ జోక్యాన్ని తగ్గించడం ద్వారా, తక్కువ వ్యవధిలో పెద్ద సంఖ్యలో పరీక్షలు నిర్వహించడానికి సిస్టమ్ సహాయపడుతుంది. కాబట్టి, ఒక పరీక్షను సంవత్సరంలో అనేకసార్లు నిర్వహించవచ్చు'నని అధికారి తెలిపారు. పరీక్షకు ఒకరోజు ముందు ప్రశ్నపత్రాలను సిద్ధం చేయడానికి ఎన్‌టీఏ తన కంప్యూటర్లను సిద్ధం చేసుకుంటుందని వివరించారు.

సమానత్వం

## శబరిమలకు హెలికాప్టర్, విఐపి దర్శనాలు బంద్

శబరిమల ఆలయాన్ని సందర్శించే వ్యక్తులెవరికీ హెలికాప్టర్ సర్వీస్ కల్పించరాదని కేరళ హైకోర్టు ఆదేశించింది. ఆలయంలో ఎవరికీ ప్రత్యేక గౌరవం ఇవ్వకూడదని పేర్కొంది. శబరిమల యాత్రికుల కోసం ఎన్‌హాన్స్ ఏవియేషన్ సర్వీసెస్ లిమిటెడ్ హెలికాప్టర్ సేవలను తన వెబ్‌సైట్ హెలికేరళ.కామ్‌లో అందిస్తోంది.



సాకర్యాలకోసం

## కర్ణాటకలో విలీనానికి 11 గ్రామాల వినతి

మహారాష్ట్రలోని షోలాపూర్‌లోని అక్కల్‌కోట్ తహసీల్‌లోని 11కి పైగా గ్రామాలు తమకు మౌలిక సదుపాయాలు కల్పించాలని లేదా పక్కనే ఉన్న కర్ణాటకలో విలీనం చేయడానికి అనుమతి ఇవ్వాలని జిల్లా యంత్రాంగాన్ని కోరాయి. అంతకుముందు, కర్ణాటక ముఖ్యమంత్రి బొమ్మై విలీనంపై న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.



ఆందోళన

## కేరళలో ఆర్థిక సంక్షోభం

కేరళ ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని ఆర్థిక మంత్రి కెఎన్ బాలగోపాల్ ఆందోళన వ్యక్తంచేశారు. కేంద్ర ప్రభుత్వ వక్రీకరణ విధానాలు, కోవిడ్-19 మహమ్మారి, పునరావృతమయ్యే ప్రకృతి వైపరీత్యాల కారణంగా రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉందని తెలిపారు. సంక్షోభాన్ని అధిగమించేందుకు వామపక్ష ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణతో ముందుకెళ్తోందన్నారు.

న్యాయం

## నోట్ల రద్దు పిటీషన్లపై ముగిసిన సుప్రీం విచారణ





నోట్ల రద్దును సవాల్ చేస్తూ దాఖలైన పిటీషన్లపై సుప్రీంకోర్టులో విచారణ ముగిసింది. తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ప్రకటించింది. ఈ నెల 10వ తేదీలోగా ఇరుపక్షాలు లిఖితపూర్వక సమాధానాలు దాఖలు చేయాలని ధర్మాసనం ఆదేశించింది. నోట్ల రద్దు నిర్ణయానికి సంబంధించిన అన్ని రికార్డులను సీల్డ్ కవర్‌లో దాఖలు చేయాలని కేంద్ర ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంకును సుప్రీం ఆదేశించింది. రూ.500, రూ.1,000 నోట్లను రద్దు చేసినట్టు రాత్రికి రాత్రి మోదీ ప్రకటించారు. దీనిని వ్యతిరేకిస్తూ అనేక పిటిషన్లు సుప్రీంకోర్టులో దాఖలయ్యాయి. వీటిపై పలుమార్లు విచారణ జరిగింది.

నిర్లక్ష్యం

## కలుషిత నీటికి ఒకరు మృతి: 80 మందికి అస్వస్థత

రాజస్థాన్‌లోని కరౌలీ జిల్లాలో కలుషిత నీటిని సేవించిన 12 ఏళ్ల బాలుడు మరణించాడు. మరో 80 మందికి పైగా అస్వస్థతకు గురయ్యారు. డిసెంబర్ 3వ తేదీ నుంచి కలుషిత నీరు తాగడం వల్ల వాంతులు, విరేచనాలు కావడంతో బాదపడ, కసాయిబాడ, షాగంజ్, బయానియా తదితర ప్రాంతాలకు చెందిన 86 మంది జిల్లా ఆస్పత్రిలో చేరారు. వారిలో ఒక బాలుడు చికిత్స పొందుతూ మరణించాడు. నీటి శుభ్రత లేకపోవడమే కారణమంటున్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

శ్రీలంకలో కొత్త ఆర్థిక వ్యవస్థకు రూపకల్పన చేస్తున్నాం. నూతన ఆర్థిక సంస్కరణలతో ప్రయోజనం ఉండదు. ఆహార, ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడేందుకు ప్రయత్నిస్తున్నాం.
-రణిల్ విక్రమ్ సింఘే, శ్రీలంక అధ్యక్షుడు





LISTEN

దక్షిణ కొరియా సినిమా చూసిన ఇద్దరు బాలురకు ఉత్తర కొరియా ప్రభుత్వం మరణశిక్ష విధించింది. రెండు నెలల క్రితం 16, 17ఏళ్ల మైనర్లను ప్రజల సమక్షంలో కాల్చి వేయించింది.

# కిమ్ నిరంకుశత్వం, సినిమా చూసిన ఇద్దరు మైనర్ల కాల్చివేత

దక్షిణ కొరియా సినిమా(కె-డ్రామా) చూశారని ఇద్దరు మైనర్లను ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ కాల్చి వేయించారు. కె-డ్రామాలో నిర్మించే టెలివిజన్ సీరీస్(ఏఎఫ్‌పీ), అమెరికన్ సినిమాలను చూడటం, పంపిణీ చేయడం ఉత్తర కొరియా దేశంలో నేరం. అక్టోబరులో హైసన్ లోని ఎయిర్ ఫీల్డ్‌లో ప్రజల సమక్షంలోనే వదపారు. పదిహేడేళ్ల బాలురను కాల్చి చంపారు. ఆలస్యంగా ఘటన వెలుగులోకి వచ్చింది. సవతి తల్లిని హత్య చేసినందుకు ఇటీవల అదే వయసున్న మరో బాలుడికి ఉరిశిక్ష పడింది. దక్షిణ కొరియా సినిమాలు, నాటకాలు చూసేవారు, పంపిణీ చేసేవారు, ఇతర వ్యక్తులను హత్య చేసేవారు క్షమార్హులు కారని మరణశిక్షకు అర్హులని అధికారులు చెప్పారని స్థానికులు చెబుతున్నారు. దక్షిణ కొరియా సినిమాలు చూడొద్దని, పాటలు వినొద్దని అధికారులు హెచ్చరించారు. కొన్ని నెలల క్రితం కిమ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేసిన నేరాలకు అతని మామ జాంగ్ సాంగ్‌థేక్‌ను ఉరి తీసి దేశద్రోహిగా ముద్ర వేశారు. పిల్లలకు 'బాంబ్', 'గన్', 'శాటిలైట్' వంటి పేర్లను పెట్టాలని ఉత్తర కొరియా కోరుకుంటోందని గతంలో వార్తలొచ్చాయి. ప్రభుత్వం సినిమాలను నిషేధించినప్పటికీ, జరిమానాలు, జైలు, మరణ శిక్షల నుంచి తప్పించుకోవడానికి ప్రజలు ఫ్లాష్ డ్రైవ్‌లను స్మగ్లింగ్ చేసి, విదేశీ చిత్రాలను రహస్యంగా వీక్షిస్తున్నారు. కిమ్ తండ్రి వర్ధంతి పురస్కరించుకుని, గతేడాది దేశంలో 11 రోజులు సంతాప దినాలు ప్రకటించారు. నవ్వడానికి, తాగడానికి అనుమతించలేదు.

అభిప్రాయం

## వైవిధ్య విశ్వాసాల నిలయం భారత్: అమెరికా ప్రశంస

చైనా, పాకిస్థాన్, మయన్మార్ సహా 12 దేశాల్లో మత స్వేచ్ఛ ఆందోళన కలిగించేలా ఉందని అమెరికా విదేశాంగ కార్యదర్శి ఆంటోనీ బ్లింకెన్ అభిప్రాయపడ్డారు. భారత్ వైవిధ్యమైన విశ్వాసాలకు నిలయమన్నారు. మత స్వేచ్ఛను పరిరక్షించాలనే కట్టుబాట్లను సమర్థించేలా న్యూఢిల్లీని ప్రోత్సహిస్తామన్నారు.



ప్రణాళిక

## పాక్‌కు రష్యా బృందం

పాకిస్థాన్‌కు రాయితీ ధరలకు ముడి చమురుతో పాటు పెట్రోల్, డీజిల్‌ను అందించడానికి రష్యా అంగీకరించింది. రష్యా ప్రతినిధి బృందం జనవరి 20న పాక్‌లో పర్యటిస్తుందని పెట్రోలియం శాఖ సహాయ మంత్రి ముసాదిక్ మాలిక్ తెలిపారు. చమురు కరెంట్ ఖాతా లోటును ఇంధన చెల్లింపుల ద్వారా తగ్గించడానికి ఇస్లామాబాద్ యోచిస్తోందన్నారు. తగ్గింపు ధరతో క్రూడ్ ఆయిల్‌కు ఒప్పందాన్ని కుదుర్చుకోవాలని పాక్ ప్రణాళిక రచిస్తోందన్నారు.

## సైనికులకు సంతాపం

ఉక్రెయిన్ సాయుధ దళాల దినోత్సవం సందర్భంగా ఆ దేశ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ తూర్పు ఉక్రెయిన్‌లోని డోనెట్స్క్ ఒబ్లాస్ట్‌లోని ఫ్రంట్‌లైన్ సిటీ స్లోవియన్స్క్‌ను సందర్శించారని స్కై వీడియో సందేశం వెల్లడించింది. సైనికుల మరణాలకు జెలెన్స్కీ సంతాపం తెలిపాక మాట్లాడారు. రష్యన్‌లను బయటకు నెట్టివేస్తానని ప్రతిజ్ఞ చేశారు. రష్యా ఆక్రమిత ప్రాంతాలైన డోనెట్స్క్ లుహాన్స్క్ క్రిమియా విముక్తికి ప్రణాళిక రూపొందిస్తామన్నారు.



పబ్లిక్ వర్క్స్ కాంట్రాక్టులను తన స్నేహితుడికి అప్పగించి మోసపూరిత పరిపాలనకు పాల్పడిన కేసులో అర్జెంటీనా ఉపాధ్యక్షురాలు క్రిస్టినా ఫెర్నాండెజ్ డి కిర్చ్నర్(69)కు ఆరేళ్ల జైలు శిక్ష పడింది. ప్రభుత్వ కార్యకలాపాలకు ఆమె దూరంగా ఉన్నారు. తనపై ఆరోపణలు రాజకీయప్రేరణ అని, అప్పీలుకు వెళతానని ఆమె పేర్కొన్నారు.

ప్రతిస్పందన

## నీరవ్ మోదీ కోర్టు అప్పీల్‌పై భారత్ దీటైన జవాబు

తన అప్పగింత ఉత్తర్వులపై బ్రిటన్ సుప్రీంకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు అనుమతివ్వాలని పరారీలో ఉన్న వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ దాఖలు చేసిన దరఖాస్తుపై భారత అధికారులు న్యాయపరమైన ప్రతి స్పందనను సమర్పించారు. లండన్‌లోని హైకోర్టులో భారత్ తరపున హాజరయ్యే క్రౌన్ ప్రాసిక్యూషన్ సర్వీస్ (సీపీఎస్) దీనిపై స్పందించింది. రెండు బిలియన్ డాలర్ల పీఎన్‌బీ రుణ స్కామ్‌లో నీరవ్ మోదీ అభియోగాలు ఎదుర్కొంటున్నారు.

# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/

"నా ఆలోచనల్ని నేను అనుకున్నట్లుగా నా శక్తి సామర్థ్యాలతో తెరపైకి తీసుకురావడమే నా పని. అంతేకానీ, దాన్ని చూసి ఎవరెలా స్పందిస్తారు? ఏమనుకుంటారు? అన్నది నేనెప్పుడూ పట్టించుకోను"

– రామ్‌గోపాల్ వర్మ, దర్శకుడు







13

వెంకటేష్ పుట్టినరోజు సందర్భంగా డిసెంబర్ 13న 'నారప్ప' చిత్రాన్ని రెండు తెలుగు రాష్ట్రాల్లో థియేటర్లలో విడుదల చేస్తున్నారు.

## నేను ఆ టైప్ కాదు.. ఎందుకు అందరూ భయపడుతున్నారు?

హీరోయిన్ తమన్నా భాటియా చాలా రోజుల తర్వాత మళ్లీ థియేటర్లలోకి రాబోతోంది. ఆమె నటించిన 'గుర్తుందా శీతాకాలం' మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ఫన్నీగా మాట్లాడి నవ్వులు పూయించింది.

"ఇప్పటి వరకు నాకు శీతాకాలం అంటే ఇష్టం లేదు. నాకు వేసవి అంటే ఇష్టం. కానీ ఈ సినిమాలో యాక్ట్ చేసిన తర్వాత శీతాకాలంపై ఇష్టం పెరిగింది. ఈ మూవీ టీమ్ మొత్తం నన్ను చూసి ఎందుకో భయపడుతోంది. నేను చాలా నైస్ పర్సన్. ఎవరినీ భయపెట్టను. హీరో సత్యదేవ్ ఈ సినిమా కోసం నన్ను సెట్ చేశాడు. కానీ, అతనితో సినిమా చేయాలని ఈ మూవీకి ముందే అనుకున్నా. లక్కీగా నాకు పిలుపు వచ్చింది" అని గుర్తు చేసుకుంది. ఎవరికీ తెలియని విషయం ఏమిటంటే, సత్యదేవ్ ఈ సినిమాలో ఉండేలా సెట్ చేసింది నేనే అంటూ నవ్వేసింది.



## వెండితెరపై ఛత్రపతి శివాజీగా అక్షయ్ కుమార్

హిందీ అగ్ర కథానాయకుడు అక్షయ్‌కుమార్ ఛత్రపతి శివాజీగా వీరత్వాన్ని ప్రదర్శించనున్న విషయం తెలిసిందే. మరాఠీ చిత్రం 'వేదత్ మరాఠే వీర్ దౌడ్లే సాత్'లో శివాజీగా నటిస్తున్నారు. మహేష్ మంజ్రేకర్ తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా మంగళవారం లాంఛనంగా మొదలైంది. ఈ సందర్భంగా శివాజీ పాత్రని తన కలల ప్రాజెక్టుగా అభివర్ణించారు అక్షయ్. 'ఈ రోజే చిత్ర షూటింగ్ మొదలైంది. ఇందులో నేను ఛత్రపతి శివాజీ మహారాజ్‌గా కనిపిస్తాను. ఈ అవకాశం రావడం నా అదృష్టం. గౌరవంగా భావిస్తున్నా. ఆయన జీవితం అందించిన స్ఫూర్తితో, తల్లి జిజియాబాయి ఆశీస్సులతో నా శక్తిమేర అత్యుత్తమంగా నటించడానికి ప్రయత్నిస్తా' అన్నారు.

# క్రీడలు

భారత్, బంగ్లాదేశ్ మధ్య 3వ వన్డే మ్యాచ్ డిసెంబర్ 10న జరగనుంది.



## ప్రపంచ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్‌లో భారత్‌కు రజతం

వెయిట్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఒలింపిక్ విజేత మీరాబాయి చాను భారత్‌కు రజత పతకాన్ని అందించింది. కొలంబియాలోని బొగొటా వేదికగా జరుగుతున్న ఈ పోటీల్లో 49 కేజీల విభాగంలో మీరాబాయి తలపడింది. మొత్తం 200 కేజీల(87 కిలోల స్నాచ్, 113కిలోల క్లీన్ అండ్ జర్క్) బరువును ఎత్తి పతకం సాధించింది. 206 కిలోలు ఎత్తిన చైనా క్రీడాకారిణి జియాంగ్ జిహువా స్వర్ణ పతకాన్ని గెలుచుకోగా.. 198 కేజీలు ఎత్తి టోక్యో క్రీడాకారిణి హూ జిహువా కాంస్యం సాధించింది.

### ఫిఫా వరల్డ్ కప్‌లో నేటి మ్యాచ్‌లు

బ్రెజిల్ x క్రొయేషియా (రా.8.30)
అర్జెంటీనా x నెదర్లాండ్స్ (రా.12.30)

## రోహిత్ పోరాటం వృథా ఉత్కంఠ పోరులో బంగ్లా విజయం



రెండో వన్డేలో భాగంగా టీమిండియాతో జరిగిన ఉత్కంఠ పోరులో బంగ్లాదేశ్ విజయం సాధించింది. బౌలింగ్‌తో కట్టుదిట్టం చేయడంతో బంగ్లా టీమిండియాపై 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఫలితంగా మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్‌ను కైవసం చేసుకుంది. తొలుత టాస్ గెలిచి బరిలోకి దిగిన బంగ్లాదేశ్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బలు తగిలాయి.

టీమిండియా బౌలింగ్ ధాటికి టాప్ ఆర్డర్లు విఫలమయ్యారు. 19 ఓవర్లకు ఆరు వికెట్ల నష్టానికి 69 పరుగులకే పరిమితమైంది. వంద పరుగుల్లోపే బంగ్లా ఆలౌట్ అవుతుందేమోనని అనుకున్న తరుణంలో లోయర్ ఆర్డర్లు చెలరేగి ఆడారు. మెహిదీ హసన్ (100), మహముదుల్లా (77) దూకుడుగా ఆడారు. ఏడో వికెట్‌కు 148 పరుగులు జోడించారు. మహముదుల్లా ఔటయ్యాక వచ్చిన నసుమ్ అహ్మద్ కూడా ధాటిగా ఆడాడు. ఫలితంగా నిర్ణీత 50 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 271 పరుగులు చేసింది.

ఇక 272 పరుగుల టార్గెట్‌తో బరిలోకి దిగిన భారత్‌కు వరుసగా ఎదురుదెబ్బలు తగిలాయి. పరుగులు చేయడంలో విఫలమయ్యారు. ఫలితంగా నిర్ణీత ఓవర్లు ముగిసేసరికి లక్ష్యాన్ని ఛేధించలేకపోయింది. చివరి ఓవర్‌లో 20 పరుగులు అవసరమైన సందర్భంలో రోహిత్ శర్మ (51 నా: 28 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్స్‌లు) దూకుడుగా ఆడాడు. అయితే ముస్తాఫిజర్ స్లో బంతులు వేయడంతో ఈ ఓవర్‌లో 14 పరుగులు మాత్రమే వచ్చాయి. దీంతో బంగ్లాదేశ్ 5 పరుగుల తేడాతో విజయం సాధించింది. చివరికి భారత్ 50 ఓవర్లకు 266/9 స్కోరుకే పరిమితమైంది. దీంతో మూడు వన్డేల సిరీస్‌ను బంగ్లా 2-0 తేడాతో కైవసం చేసుకొంది. చివరి మ్యాచ్ చిట్టగాంగ్ వేదికగా శనివారం జరగనుంది.

చైతన్యరథం

> బీసీల బతుకులను జగన్ చట్టబద్ధంగా నాశనం చేశారు. చంద్రబాబు రోడ్ షోకు ప్రజా స్పందన చూసే వరకు బీసీలు ఆయనకు గుర్తుకు రాలేదు.
>
> – బుద్ధా వెంకన్న, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి






# సీబీఐ కేసుల్లో అగ్రస్థానంలో ఆంధ్రప్రదేశ్

గత ఐదేళ్లలో ప్రజాప్రతినిధులపై నమోదైన సీబీఐ కేసులు ఆంధ్రప్రదేశ్‌లోనే ఎక్కువగా ఉన్నాయని కేంద్రం తెలిపింది. లోక్‌సభలో ఓ ఎంపీ అడిగిన ప్రశ్నకు డీఓపీటీ శాఖమంత్రి జితేంద్రసింగ్ ఈ మేరకు లిఖిత పూర్వక సమాధానమిచ్చారు. 2017-2021 మధ్య కాలంలో ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే 10 సీబీఐ కేసులు నమోదయ్యాయని వెల్లడించారు. ఆ తర్వాత స్థానంలో ఒక్కో రాష్ట్రంలో ఆరు కేసులతో ఉత్తరప్రదేశ్, కేరళ నిలిచాయి. అరుణాచల్ ప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌లో 5 కేసులు చొప్పున నమోదు కాగా, చెన్నైలో 4 కేసులు కొత్తగా వచ్చినట్టు పేర్కొన్నారు. 2017 నుంచి 2022 అక్టోబరు నాటికి దేశ వ్యాప్తంగా 56 కేసులు నమోదవగా, వాటిలో 22 కేసుల్లో ఛార్జిషీట్‌లు దాఖలు చేసినట్టు తెలిపారు.






## బీసీలు ఇప్పుడు గుర్తొచ్చారా?: లోకేష్ ధ్వజం

"అధికారంలోకి వచ్చిన మూడున్నరేళ్ల తరువాత బీసీలు ఇప్పుడు గుర్తొచ్చారా? జగన్ గారూ" అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రశ్నించారు. స్వాతంత్ర్యం వచ్చాక బీసీలకు ఏ ముఖ్యమంత్రీ చేయనంత అన్యాయం జగన్ చేశారని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వెనకబడిన తరగతుల వెన్నెముక విరిచేసిన మీకు బీసీల పేరెత్తే అర్హత లేదన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు టీడీపీ కల్పించిన 34 శాతం రిజర్వేషన్లు 24 శాతానికి కుదించిన జగన్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. 2.70 కోట్ల మంది వెనకబడిన తరగతుల జనాభా సబ్ ప్లాన్ నిధులు మళ్లించి తీరని ద్రోహం చేశారన్నారు. ముఖ్య పదవులు సొంత సామాజిక వర్గానికి ఇచ్చి బీసీలకు చేసిన అన్యాయం గురించి కూడా చెప్పాల్సింది కదా అని ఎద్దేవా చేశారు. ఉపాధికి ఊతమిచ్చిన 'ఆదరణ' నిలిపేసినందుకు జయహో అని నినదించాలా అని ప్రశ్నించారు. బీసీ నేతల్ని, కార్యకర్తలను అంతమొందించిన నరహంతక జగన్ సర్కారు జయహో బీసీ సభ నిర్వహించడం సిగ్గు చేటని పేర్కొన్నారు. తెలుగుదేశ ప్రభుత్వ హయాంలోనే బీసీలకు రాజకీయాల్లో, పాలనలో భాగస్వామ్యం ఏర్పడిందని స్పష్టం చేశారు.

### సంక్షిప్తం

**నిరసన**

నెల్లూరులో టీడీపీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున బీసీ సంఘాలు ఆందోళన నిర్వహించాయి. భిక్షాటనతో అర్ధనగ్న ప్రదర్శన, ఖాళీ పళ్లాలతో ర్యాలీ చేపట్టారు. రాయలసీమ గర్జన పేరుతో బీసీలను మళ్లీ మోసం చేస్తున్నారని పేర్కొన్నాయి.

**వివాదం**

మహారాష్ట్ర, కర్ణాటక మధ్య సరిహద్దు వివాదం ఉద్రిక్తంగా మారింది. బెళగావిలో ఇరురాష్ట్రాల అనుకూలవాదుల నిరసనలకు దిగారు. రెండు రాష్ట్రాల బస్సులపై పరస్పరం దాడులకు దిగారు. దీంతో బెళగావిలో 144 సెక్షన్ విధించారు.

**ప్రస్తావన**

ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో ఏపీలో పలు సమస్యలను టిడిపి సభ్యులు ప్రస్తావనకు తీసుకువచ్చారు. అధికార దుర్వినియోగం, క్షీణిస్తున్న ఆర్థిక పరిస్థితులు, రాజధాని అమరావతి, కేంద్ర నిధులను దారిమళ్లిస్తున్న ఏపీ ప్రభుత్వ వైఖరి, తదితర అంశాలను లేవనెత్తారు.

### ఆల్వేస్ ట్రెండీ

టిడిపి జయహో బీసీ హ్యాష్ ట్యాగ్ ప్రస్తుతం ట్విట్టర్‌లో ట్రెండ్ అవుతోంది. తెలుగుదేశం హయాంలో బీసీలకు జరిగిన మేలు, వైసిపి హయాంలో జరిగిన అన్యాయాలను వివరిస్తూ జయహో బీసీ హ్యాష్ ట్యాగ్ వైరల్ అవుతున్నది. తమకు జరుగుతున్న అన్యాయాలను వివరిస్తూ బీసీ వర్గాలు ట్వీట్లు, కామెంట్లు చేస్తూ దేశవ్యాప్తంగా హ్యాష్ ట్యాగ్ ట్రెండ్ చేస్తున్నారు.



LISTEN

'ఇదేం ఖర్మ రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా వేమూరులో ధాన్యం ధరలపై రైతులతో ముచ్చటిస్తున్న మాజీ మంత్రి నక్కా ఆనందబాబు

మెమోరాండం

## బీసీలపై శ్వేతపత్రం విడుదల చేయాలి: సాధికారిక సమితి



బీసీలకు ఏదో చేశామని చెప్తున్న వైసీపీ ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని టిడిపి బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ నాగేశ్వరరావు యాదవ్ డిమాండ్ చేశారు. నంద్యాలలో జిల్లా నాయకులతో కలిసి కలెక్టర్‌కు బీసీల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. సామాజిక న్యాయమని జగన్ చెప్పేదంతా అబద్ధమని నాగేశ్వరరావు అన్నారు.

న్యాయంకోసం

## హైకోర్టులో న్యాయవాదుల నిరసన

ఏపీ హైకోర్టులో బుధవారం న్యాయవాదులు నిరసనకు దిగారు. జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. న్యాయమూర్తులు దేవానంద్, రమేశ్ బదిలీలను నిలుపుదల చేయాలంటూ డిమాండ్ చేశారు. భోజన విరామ సమయంలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసనలు వ్యక్తం చేశారు.

> బీసీల పేరు ఎత్తే అర్హత జగన్‌రెడ్డికి లేదు. రూ. 34 వేల కోట్ల బీసీ నిధులను వైసీపీ ప్రభుత్వం దారి మళ్లించి దోచుకుంది. బీసీలను చంద్రబాబుకు దూరం చేయాలనే కుట్రతో వైసీపీ బీసీ సభ పెట్టింది.
> - శ్రీరామ్ చినబాబు, తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షుడు



40 వసంతాల తెలుగుదేశం

# అణచివేతే లక్ష్యంగా వైసీపీ పాలన : బికె

రాష్ట్ర జనాభాలో 50 శాతం పైగా ఉన్న వెనుకబడిన తరగతుల(బీసీ)కు వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాడులు దౌర్జన్యాలు, అక్రమ కేసులు తప్ప ఒరిగిందేమి లేదని బికె. పార్థసారథి వ్యాఖ్యానించారు. ఇదేం ఖర్మ మన బీసీలకు కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ కార్యాలయంలో డీఆర్ఓ భాగ్యరేఖకు వినతిప్రతం అందజేశారు. టీడీపీ అధికారంలో వున్నప్పుడు విదేశీ విద్య.చంద్రన్న బీమా. పెళ్లికానుక, బీసీ కమ్యూనిటీ హాళ్లు మంజూరు చేసి బీసీ సాధికతకు కృషి చేయడం జరిగిందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక నిధులు లేని పదువులు బీసీలకు ఇచ్చి మోసం చేశారని అన్నారు. టీడీపీతోనే బీసీల అభివృద్ధి సాధ్యమన్న ఆయన వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని కోరారు.





## జగన్ పాలనలో బీసీలకు అడుగడుగునా అన్యాయమే

రాష్ట్ర జనాభాలో 50 శాతానికిపైగా జనాభాగా ఉన్న వెనుకబడిన తరగతులకు (బీసీ) గత మూడున్నర సంవత్సరాల నుండి తీవ్రమైన అన్యాయం జరుగుతుందని విశాఖ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి పాలనలో బీసీలకు జరుగుతున్న అన్యాయాలు, దౌర్జన్యాలను ఎండగడుతూ బుధవారం విశాఖలో టీడీపీ ముఖ్య నేతలు ఇదేం ఖర్మ బీసీలకు అంటూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలు హక్కుగా పొందాల్సిన సబ్ ప్లాన్ నిధుల నుండి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల వరకు ప్రతి అంశంలో నిరాధరణకు, దగాకు గురవుతున్నారు. 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు. పైగా కార్పొరేషన్, సప్లై నిధుల్ని మళ్లించి బీసీలకు అన్యాయం చేశారు. ఇది ఇలాగే కొనసాగినట్లయితే బీసీల కోసం మా తెలుగుదేశం పార్టీ నిరంతరం పోరాడుతూనే ఉంటుందని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. "జనాభా దామాషా ప్రకారం 56 బీసీ కార్పొరేషన్లకు నిధులు కేటాయించి, ఖర్చు చేయాలి. షరతులు లేకుండా విదేశీ విద్య పథకాన్ని కొనసాగించాలి.

## సంక్షిప్తం

### ఇదేం ఖర్మ

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ప్యాపిలి పట్టణం, 9వ వార్డులో డోన్ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికి ప్రజల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు.

### వైరస్

ఏర్రనల్లి తామర వైరస్ మిర్చి తోటను వదలడం లేదు. గతే డాది ఇదే వైరస్ కారణంగా గుంటూరు, కృష్ణ జిల్లా మిర్చి రైంతాంగం పూర్తిగా నష్ట పోయారు. తిరువూరు నియోజకవర్గం, గంపల గూడెం మండలం, పెనుగొలను రైతు మీనుగు కృష్ణకు చెందిన తోటలో వైరస్ సోకడంతో రైతు ఆందోళన వ్యక్తం చేశాడు.

### నిరసన దీక్ష

రాష్ట్రంలో బీసీ వర్గాలు వైసీపీ పాలనలో అన్ని రకాలుగా మోసానికి గురయ్యాయని విజయనగరం తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున ఆందోళన వ్యక్తం చేశారు. 'కార్పొరేషన్లు ఫుల్.. నిధులు. నిధులు నిల్' కార్యక్రమంలో జరిగిన దీక్ష శిబిరంలో ఆయన పాల్గొన్నారు.

## సన్నాహక

నేడు టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు గుంటూరు జిల్లా పొన్నూరులో ఇదేం ఖర్మ రాష్ట్రానికి నిరసన కార్యక్రమంలో పాల్గొనున్న నేపథ్యంలో గుంటూరులో పార్టీ జాతీయ అధికార ప్రతినిధి మహమ్మద్ నసీర్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు ఉగ్రనరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



LISTEN

పశ్చిమగోదావరి జిల్లా : వైసీపీ పాలనలో బీసీ వర్గాలకు జరుగుతున్న అన్యాయ్యాలను నిలదీయాలని ఎమ్మెల్సీ అంగర రామమోహన్ పిలుపునిచ్చారు.

నిరసన

## ఇదేం ఖర్మ మన బీసీలకు:చిత్తూరులో టీడీపీ నేతలనిరసన



చిత్తూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ కమిటీ ఆధ్వర్యంలో టీడీపీ నేతలు ఇదేమి కర్మ మన బీసీలకు నిరసన కార్యక్రమం చేపట్టారు. బీసీ సాధికత టీడీపీతోనే సాధ్యమన్న వారు జగన్‌రెడ్డి చేస్తున్న మోసాన్ని గ్రామస్థాయిలో చర్చ చేపట్టాల న్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని అధికా రంలోకి తీసుకురావాలని కోరారు. అనంతరం జ్యోతిరావు పూలే విగ్రహానికి, అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాలు అందజేయడంతో పాటు జిల్లా కలెక్టర్‌కు తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.

దగా

## ఇంటింటికి నల్లమిల్లి

అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం ఆర్.ఎస్ పేట గ్రామంలో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఇంటింటకి వెళ్ళి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులపై అభిప్రాయాలు తెలుసుకుని.పార్టీ ఇచ్చిన అభిప్రాయసేకరణ పత్రంలో వివరాలుసేకరించారు.

చైతన్యరథం



> రాష్ట్రంలో జె ట్యాక్స్ కట్టందే పరిశ్రమలు వచ్చే పరిస్థితి లేకపోవడంతో, పెట్టుబడిదారులు ఇతర ప్రాంత్రాలకు వలస పోతున్నారు. తుగ్లక్ నిర్ణయంతో రాష్ట్రానికి రాజధాని లేకపోవడం బాధాకరం.
>
> - ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు

40 వసంతాల తెలుగుదేశం

# ఢిల్లీ సమావేశంలో ప్రత్యేక ఆకర్షణగా చంద్రబాబు

ఢిల్లీలో జరిగిన అన్ని పార్టీల అధినేతల సమావేశంలో అందరి దృష్టిని ఆకర్షించిన ఒకే ఒక వ్యక్తిగా చంద్రబాబు నిలిచారు. దేశంలో సంస్కరణలకు అర్జునుడిగా పీవీ నరసింహారావు కొనియాడబడితే, ఆ సంస్కరణాలను అందిపుచ్చుకొని, అన్ని రాష్ట్రాల కంటే ముందుండి. సంపద సృష్టించి, ఆ సంపద ద్వారా వచ్చే ఫలాలు పేదలకు అందించాలని తాపత్రయపడ్డ ఏకైక నాయకుడిగా చంద్రబాబుకు దేశవ్యాప్త గుర్తింపు ఉంది. చంద్రబాబు చెప్పిన కొన్ని అంశాలను ప్రధాని ప్రస్తావించడమే గాక నీతి ఆయోగ్ విజన్ డాక్యుమెంట్ మీద తన అభిప్రాయాలు తెలియజేయవలసిందిగా కోరారు. వివిధ పార్టీల అధినేతలు చంద్రబాబుతో మాట్లాడటానికి ఉత్సాహం చూపిస్తే, రాష్ట్ర సీఎం ముఖావంగా శూన్యంలో చూస్తూ చేతులు నలుపుకుంటూ కూర్చుండిపోయాడు.





## బీసీల ద్రోహి జగన్ : నరసింహయాదవ్

తెలుగుదేశం పార్టీ చేపట్టిన ఇదేం ఖర్మ మన బీసీలకు కార్యక్రమంలో భాగంగా తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు జి.నరసింహా యాదవ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలో బీసీలపై దాడులు జరుగుతుంటే పట్టించుకోకుండా, భయభ్రాంతులకు గురిచేస్తున్న సీఎం జగన్‌కు బీసీ గర్జన సభ నిర్వహించే నైతిక విలువల్లేవని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లకు పాతరేసి 16,800మందిని రాజ్యాధికారానికి దూరం చేశారన్నారు. బీసీ సబ్‌ప్లాన్ నిధులు రూ.34వేల కోట్లను దారి మళ్లించారన్నారు. టీడీపీ ప్రభుత్వం అమలు చేసిన అన్ని పథకాలను బీసీలపై ఈర్ష్యా, కక్ష, ద్వేషాలతో రద్దు చేశారన్నారు. పుంగనూరులో రామచంద్ర యాదవ్ ఇంటిపై జరిగిన దాడికి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమాధానం చెప్పాలని, ఆయన అనుచరులే ఇందుకు కారకులు దుర్మార్గమైన సంఘటనలు జరుగుతున్నా, నిందితులపై పోలీసులు చర్యలు తీసుకోకపోవడాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. వెనుకబడిన వర్గాలపై దాడులు చేయించడం జగన్ కే చెల్లిందని, ఎవర్ని మభ్య పెట్టడానికి బీసీ గర్జన సభ నిర్వహిస్తున్నారని నరసింహ యాదవ్ ప్రశ్నించారు.

## సంక్షిప్తం

### ఇదేం కర్మ

పెద్దమండ్యం మండలం సిద్ధవరం పంచాయతీ జిల్లావారిపల్లి నందు ఇదేం కర్మ మన రాష్ట్రానికి అంటూ మండల కన్వీనర్ జి వెంకట రమణ ఆధ్వర్యంలో శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించారు.

### తరలిపోతున్న..

జాబ్ క్యాలెండర్ ఎక్కడ? జగన్ నిరుద్యోగ సమస్యతో యువత పక్క రాష్ట్రాలకు తరలిపోతున్నారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా గడికోటలో గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించారు.

### దద్దమ్మ ప్రభుత్వం

సకాలంలో ఉద్యోగులకు జీతాలు అందించలేని దద్దమ్మ జగన్ మూడు రాజధానులు నిర్మిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి అనేది లేకుండా చేసి, పాలనను గాలికొదిలేశారని దుయ్యబట్టారు.

### నయవంచన

బుధవారం నిర్వహించిన జయహో బిసి కార్యక్రమానికి బీసీలు హాజరు కాలేదని గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు తెనాలి శ్రావణ్‌కుమార్ వ్యాఖ్యానించారు. బీసీ సబ్ ప్లాన్ నిధులు రూ.34వేల కోట్లు దిగమింగారని ధ్వజమెత్తారు. గుంటూరు జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.



LISTEN

8. 9. 10 తేదిల్లో గుంటూరు. ప్రకాశం జిల్లాల్లో అధినేత పర్యటనను విజయవంతం చేయాలని శ్రేణులకు మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు.

నిరసన

## బిటెక్ రవి ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'



తెలుగుదేశంపార్టీ చేపట్టిన "ఇదేం ఖర్మ-మన రాష్ట్రానికి" నిరసన కార్యక్రమంలో భాగంగా బుధ వారం కడప పార్లమెంట్ పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జ్ మారెడ్డి రవీంద్రా రెడ్డి.(బిటెక్ రవి) ఎమ్మెల్సీ వేంపల్లి మండ లం ముతుకూరు గ్రామంలో పర్యటించా రు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులపై అభిప్రాయాలు సేకరించారు. పార్టీ నిర్దేశించిన ఫోన్ నెంబర్ 9261292612 కి మిస్డ్ కాల్ ఇవ్వాలని, వచ్చే ఎన్నికల్లో టీడీపీకి ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కపట ప్రేమ

## బీసీలపై జగన్ ది కపట ప్రేమ : రెడ్డి సుబ్రహ్మణ్యం

జగన్మోహన్ రెడ్డి పాలనలో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని, వైసీపీ ప్రభుత్వంలో బీసీలకు జరుగుతున్న అన్యాయంపై ప్రతి ఒక్కరూ ప్రశ్నించాలని శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం ధ్వజమెత్తారు. ఇదేం ఖర్మ బీసీలకు కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.

చైతన్యరథం

టిడిపితోనే బీసీల సంక్షేమం. వైసిపిది సంక్షోభం. బ్యాక్ బోన్ క్లాస్ అంటూనే బీసీల వెన్నెముక విరిచేశారు. కూర్చోడానికి కుర్చీ, ఖర్చు చేయడానికి నగదు లేని కార్పొరేషన్లు ఇచ్చారు.

– కళా వెంకట్రావు, పొలిట్ బ్యూరో సభ్యుడు






# అధికారం శాశ్వతం కాదు: అఖిలప్రియ

నంద్యాల జిల్లా (ఆళ్ళగడ్డ) అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదనే విషయం వైసీపీ నాయకులు తెలుసుకోవాలి. అధికారుల్ని అడ్డుపెట్టుకుని బీసీ మహిళలపై అరాచకాలకు పాల్పడు తున్న వైసీపీ నాయకులకు తగిన బుద్ధి చెబుతామని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. ఆళ్ళగడ్డ మండలం జి.జంబులదిన్నె గ్రామంలో బీసీ మహిళకు చెందిన షాప్‌ను పంచాయతీ అధికారులు పోలీసుల సాయంతో అక్రమంగా కూల్చి వేయ డాన్ని ఆమె తన సోదరుడు జగత్ విఖ్యాత్‌రెడ్డితో కలిసి అడ్డుకున్నారు. రోడ్డుపై కూర్చొని నిరసనవ్యక్తం చేశారు. పోలీసుల సహకారంతో వైసీపీ నాయకులు అండతోనే పంచాతీ అధికారులు ముందస్తు నోటీసులు ఇవ్వకుండా రోడ్డు విస్తర్ణ పేరుతో షాపులు కూల్చివేడం దారుణమన్నారు. బాధితులకు తగిన న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు.





## టిడిపి వెంటే ముస్లిం మైనార్టీలు : రమేష్‌కుమార్‌రెడ్డి

రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీలందరూ తెలుగుదేశం పార్టీ వైపు చూస్తున్నారని 2024 సార్వత్రిక ఎన్నికల్లో ముస్లిం మైనార్టీలు తెలుగుదేశం పార్టీకి సంపూర్ణ మద్దతు ఇస్తారని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్‌కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని ఆరు, ఏడు వార్డుల్లో టీడీపీ శ్రేణులతో కలిసి రాష్ట్రానికి ఇదేమి కర్మ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీలు ఉద్దేశించిన మాట్లాడుతూ టీడీపీ ప్రతి ఏడాది ముస్లిం మైనార్టీలకు కేటాయించిన బడ్జెట్ పూర్తి స్థాయిలో ఖర్చు చేసిందన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు 2015-16లో రూ. 540 కోట్లు, 2016 -17లో రూ. 710 కోట్లు, 2017- 18లో రూ. 840 కోట్లు, 2018-19లో రూ. 1140 కోట్లు నిధులు కేటాయించి అర్హులైన మైనార్టీలకు ఖర్చు చేయడం జరిగిందన్నారు. దుల్హన్ పథకం ద్వారా పేద ముస్లిం యువతల వివాహాలకు ఒక్కొక్కరికి 50,000 చెల్లించమన్నారు. ఇమాములకు గౌరవేతనంతో పాటు రంజాన్ తోఫా అందించా మని గుర్తు చేశారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని గాలికి వదిలి వారిని ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారు.

## సంక్షిప్తం

### ఆందోళన

బీసీ రిజర్వేషన్లు తగ్గించ డాని, నిరసిస్తూ ఉండి నియోజకవర్గం ఆకివీడు మండలం టీడీపీ అధ్యక్షులు మోటుపల్లి రామవరప్రసాద్ ఆధ్వర్యంలో శ్రేణులు కొవ్వొ త్తులు వెలిగించి ఆందోళన చేపట్టారు. ప్రభుత్వం బీసీలపై వ్యవహరిస్తున్న తీరును ఖండించారు.

### అరాచక పాలన

పెదకూరపాడు నియోజక వర్గ ఇన్‌ఛార్జ్, మాజీ శాసన సభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ పిలుపు మేరకు ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం క్రోసూరు మండలం నాగవరం గ్రామంలో టీడీపీ శ్రేణులు నిర్వహించారు. ప్రతి ఇంటింటికి వెళ్లి జగన్‌రెడ్డి అరాచక పాలనకు చరమగీతం పాడాలని కోరారు.

### ఇంటింటి ప్రచారం

టిడిపి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం వజ్రాలపాడు పంచాయతీలో శ్రేణులు నిర్వహించారు. మోసపురెడ్డి ప్రభుత్వం రైతులకు చేస్తున్న అన్యాయాలను మోసాలను వివరించారు.

### ఒక్క ఛాన్స్ పాయే

జగన్ పాలనలో ఏ వర్గం సంతోషంగా లేరని, నిత్యం పన్నుల బాదుడు, ఛార్జీల మోతతో ప్రజల్ని పీక్కుతింటున్నారని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ వర్లకుమార్ రాజా ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మొవ్వ మండలం కాజ గ్రామంలో నిర్వహించిన "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.



LISTEN

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిరసన కార్యక్రమంలో బుధవారం రామగిరి మండలం, పేరూరు పంచాయతీ, దుబ్బార్లపల్లి ఆందోళన చేపట్టిన మాజీ మంత్రి పరిటాల సునీత

నిరసన

## బీసీలను నిండా ముంచి.. జయమో బీసీ అనడం దుర్మార్గం



యన్.టి.అర్ జిల్లా (తిరువూరు నియోజకవర్గం): సంక్షేమ పథకాల ముసుగులో రాష్ట్రాన్ని జగన్‌రెడ్డి లూటీ చేస్తున్నాడని, ఇచ్చేది గోరంత... దోచుకునేది కొండంత అని నియోజక వర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ శావల దేవదత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం గంపలగూడెం మండలం దుందిరాల పాడు గ్రామంలో తెదేపా నేతలతో కలిసి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం లో పాల్గొన్న ఆయన ప్రజలఅభిప్రాయాలు సేకరించారు. బీసీలను నయవంచనకు గురి చేసిన జగన్ జయమో బీసీ కార్యక్రమం నిర్వహించడం దుర్మార్గమన్నారు.

దగా

## బీసీలను మభ్య పెడుతున్న జగన్ : ఆలపాటి

మూడున్నరేళ్లుగా బీసీలను అణచివేస్తున్న జగన్, జయహో సభ పేరుతో మరోసారి మోసం చేశారని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడున్నరేళ్లలో బీసీలను అణగదొక్కారని, 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. బీసీలకు పనికి రాని పదవులిచ్చి మభ్యపెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



# వైసీపీ నేతలపై పరువు నష్టం దావా

## టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హెచ్చరిక

తప్పుడు ఆరోపణలు చేస్తోన్న వైసీపీ నేతలపై పరువునష్టం దావా వేస్తానని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హెచ్చరించారు. గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గం నిడమర్రులో బుధవారం నిర్వహించిన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించే సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. తనపైనా, తెలుగుదేశం అధినేతపైనా, ఆరోపణలు చేయడం









పారిపోవడం ఏ1, ఏ2 లకు అల వాటుగా మారిందన్నారు. టీడీపీ ఐదేళ్ల పాలనలో ఒక్క తప్పూ చేయ లేదని, ఏ ఆరోపణ అయినా నిరూపించగలిగారా అని వైసీపీకి సవాల్ విసిరారు. నిత్యం అబద్దాలు చెప్పి అదే నిజం అని జనాల్ని నమ్మించడంలో జగన్మోహనరెడ్డి సిద్ధహస్తుడని చెప్పారు. ఎన్నికలకు ముందు తనపై అనేక ఆరోపణలు చేశారని, అధికారంలోకి వచ్చి కూడా అనేక ఆరోపణలు చేస్తున్నా రని, దమ్ముంటే ఏ ఒక్క ఆరోపణ అయినా నిరూపించాలని సవాల్ విసిరారు. స్కిల్ డవలప్మెంట్ స్కాం అంటూ ఆరోపణలు చేస్తున్న ప్రభుత్వం 24 గంటల్లో ఆధారాలు చూపాలని ఛాలెంజ్ చేస్తే పారి పోయిందని ఎద్దేవా చేశారు. నాడు పింక్ డైమండ్ అన్నారు, దసపల్లా భూములు కొట్టేశానన్నారు, అగ్రిగోల్డ్ తానే చేశానన్నారు, ఫైబర్ గ్రిడ్ లోనూ ఆరోపణలు చేసిన జగన్ బృందం ఒక్క ఆరోపణ కూడా ఎందుకు నిరూపించలేకపోయిందని ప్రశ్నించారు. జగన్ పాలనలో 50 మంది టీడీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టారని, ఒక్క కేసు కూడా నిలబడలేదని చెప్పారు. ప్రజాధనం నెలనెలా లక్షల్లో బొక్కుతున్న సాక్షి జీతగాడు సజ్జల ఏ అర్హత, ఏ హోదాతో తెలుగుదేశం నేతలపై ఆరోపణలు చేస్తున్నారో చెప్పాలన్నారు. స్టాన్ ఫోర్డ్ యూని వర్సిటీలో తనతోపాటు చదువుకున్న వారు ఏడాదికి కోట్ల డబ్బు సంపాదిస్తున్నారని, డబ్బు కోసం తాను రాజకీయాల్లోకి రాలేదని, ప్రజాసేవే తన లక్ష్యమని స్పష్టం చేశారు. తన హయాంలో పంచాయతీ రాజ్ శాఖలో 1700 ఫైళ్లు క్లియర్ అయ్యాయని, ఒక్క ఫైలు కూడా నిబంధనలకు విరుద్ధంగా ముందుకు వెళ్లలేదని చెప్పారు. టీడీపి హయాంలో బీసీ కార్పోరేషన్ ద్వారా రూ.4 వేల కోట్లు, ఒక్క ఆదరణ ద్వారానే వెయ్యి కోట్లు ఖర్చుపెట్టామని, జగన్ పాలన లో బీసీల కోసం ఖర్చు చేసింది సున్నా అని వివరించారు. జగన్ సీఎం అయిన తర్వాత ఇప్పటి వరకు 24 మంది బీసీ నేతలను చంపేసినట్లు తెలిపారు. ఇదేనా జయహో బీసీ అంటే అని ప్రశ్నించారు.

టీడీపీ డీఎన్ఏలోనే బీసీ ఉందని, బీసీల గుండెల్లో ఉండేది టీడీపీ మాత్రమేనని చెప్పారు. జగన్ బటన్ నొక్కితే కరెంట్ చార్జీలు, చెత్త పన్ను, ధరలు పెరిగాయన్నారు. వేల కోట్ల పెట్టుబడులు, వేలాది మందికి ఉపాధి కల్పించే అమర్ రాజా వంటి సంస్థను పంపేశామని గొప్పగా చెప్పుకుంటున్న సజ్జలకి బుద్ధి, బుర్రా లేవన్నారు. పొల్యూషన్ వల్ల కంపెనీ లను పక్క రాష్ట్రాలకు తరిమేస్తున్నా ట్లయితే, అతి ఎక్కువ పొల్యూషన్ ఉండే భారతీ సిమెంట్ ఫ్యాక్టరీని ముందు మూసేయించాలని డిమాండ్ చేశారు.

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో లోకేష్ ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసు కున్నారు. సమస్యలు నమోదు పత్రాలు ప్రజలకి ఇచ్చి వారి



సమస్యలను సేకరించారు. తమ ఇళ్లు కూల్చివేతకు నోటీసులు ఇచ్చారని మహిళలు తమ గోడు వెళ్లబోసు కోగా, న్యాయపోరాటం చేసి అండ గా నిలుస్తానని లోకేష్ వారికి భరోసా ఇచ్చారు. మంగళగిరి నియోజకవర్గంలో పేదలకు 10 వేల ఇళ్లు కట్టించి తీరతానని హామీ ఇచ్చారు.

### లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ నేతలు

నిడమర్రు గ్రామ వైసీపీ నేతలు, కార్యకర్తలు పలువురు లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరారు. కట్టెపోగు అశోక్‌కుమార్, కొమ్మూరు మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో వైసీపీకి చెందిన వంద కుటుంబాలు తెలుగు దేశం పార్టీలో చేరాయి. వారికి లోకేష్ టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

